



'రాజముద్ర' తెలుగు దినపత్రికలో ప్రకటనల కోసం సంప్రదించగలరు

సెల్ : 9182 474 575



www.rajamudranews.com

# అక్షర రాజముద్ర

ప్రతి అక్షరం - ప్రజల కోసం | తెలుగు దిన పత్రిక

AKSHARA RAJAMUDHRA | RNI No: TELTEL/2024/86684

| మేడ్చల్-మల్కాజ్‌గిరి | గురువారం | 30.07.2026 | సంపుటి: 3 | సంచిక: 178 | పేజీలు : 8 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| MEDCHAL-MALKAJGIRI | THURSDAY | 30.07.2026 | VOLUME : 3 | ISSUE : 178 | PAGES: 8 | COST: 2/- |



## విలేకరులు కావలెను

'రాజముద్ర' తెలుగు దినపత్రికలో పని చేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. తెలుగు భాషలో ప్రావీణ్యం, ప్రజా సమస్యలపై పోరాట స్ఫూర్తి, సమస్యలపై గళమెత్తగల వ్యక్తిత్వం, కలంతో ప్రశ్నించే ధైర్యం ఉన్నవారికి ఆహ్వానం పలుకుతోంది.

సంప్రదించాల్సిన చిరునామా..

సెల్ : 9182 474 575


## యాంటీ పేపర్ లీక్ బిల్లుకు ఆమోదం

- లోక్ సభలో మూజువాణి ఓటుతో ఆమోదం
- విపక్షాల సవరణలను తిరస్కరించిన ప్రభుత్వం
- పార్లమెంటరీ వ్యవహారాలపై రాహుల్ గాంధీకి అవగాహన లేదన్న జితేంద్ర సింగ్



4

## అది నిరసన కాదు.. భావ వ్యక్తీకరణ

- విద్యార్థుల నిరసనలపై లోక్‌సభలో రాహుల్
- పేపర్ లీక్‌పై బీజేపీ ఎంపీలు పిల్లలనే అడగండి చెబుతారు
- యాంటీ పేపర్ లీక్ బిల్లుపై చర్చలో విమర్శలు
- రాహుల్ వ్యాఖ్యలపై అధికార పార్టీ ఎంపీల ఆగ్రహం



4

## పేపర్ లీక్ లకు పాల్పడే వారికి కఠిన శిక్షలు

- బిల్లు పాస్ కావడంతో విద్యార్థులకు అమిత్ షా అభినందనలు



4




# గ్రేటర్ పోరులో ఇందిరమ్మ అస్త్రం!

- జీహెచ్ఎంసీ ఎన్నికలే లక్ష్యంగా కాంగ్రెస్ హౌసింగ్ వ్యూహం?
- కోర్ అర్బన్ రీజియన్‌లో లక్ష ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తుల ప్రారంభం
- కేసీఆర్ డబుల్ బెడ్‌రూమ్ వ్యూహాన్ని అనుసరిస్తున్న కాంగ్రెస్?
- పంపిణీకి నోచుకోని వేలాది 2బీహెచ్‌కే ఇళ్లపై కొనసాగుతున్న సందిగ్ధత
- హామీలు కాదు.. ఇళ్లు అందితేనే ఓట్లుగా మారే అవకాశం!

**హైదరాబాద్, జూలై 29:**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన లక్ష ఇందిరమ్మ ఇళ్ల పథకం రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్ పరిధిలోని 16 అసెంబ్లీ నియోజకవర్గాల్లో లక్ష ఇళ్ల నిర్మాణానికి దరఖాస్తులు స్వీకరించడం వెనుక జీహెచ్ఎంసీ ఎన్నికల వ్యూహం ఉందా అనే చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది. సొంతిల్లు అంశాన్ని మరోసారి ఎన్నికల అజెండాగా మార్చే ప్రయత్నం జరుగుతోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**కేసీఆర్ 2బీహెచ్‌కే ఫార్ములానేనా?**

గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్

మిగతా 2వ పేజీలో..



## ప్రజాస్వామ్యానికి ఓటు హక్కే మూలస్తంభం

- ప్రభుత్వ సంక్షేమ పథకాలను గడపగడపకూ తీసుకెళ్తాం
- పారదర్శకంగా గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- ఢిల్లీలో ముగిసిన టీపీసీసీ సమన్వయ కమిటీ భేటీ

**న్యూఢిల్లీ, జూలై 29 :**

భారత ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి పౌరుడి ఓటు హక్కే మూలస్తంభమని, అర్హుడైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఉద్ఘాటించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా

మిగతా 2వ పేజీలో..



## వాయుగుండం ప్రభావం.. పలు జిల్లాల్లో వర్షాలు

2

- మూడ్రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం



## తెలంగాణ ప్రాజెక్టులకు భారీ ఊరట

- పర్యావరణ అనుమతులు చెల్లుబాటు
- సుప్రీంకోర్టులో ఉపశమనం

**న్యూఢిల్లీ, జూలై 29 :**

తెలంగాణలోని పాలమూరురంగారెడ్డి, సీతమ్మ సాగర్, గౌరవెల్లి రిజర్వాయర్ వంటి కీలక సాగునీటి ప్రాజెక్టులకు సుప్రీంకోర్టు భారీ ఉపశమనం కల్పించింది. కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ 2021లో జారీ చేసిన ఆఫీస్ మెమోరాండంను సుప్రీంకోర్టు కొట్టివేసినా

మిగతా 3వ పేజీలో..

## దేవాదాయ శాఖలో మరోసారి పదోన్నతుల పండగ

- 48మందికి గ్రేడ్-3, ఇద్దరికి గ్రేడ్-2, ఒకరికి గ్రేడ్-1 ఈవోలుగా పదోన్నతి
- 15మంది అర్చకులకు/కుటుంబ సభ్యులకు రిటైర్మెంట్, గ్రాట్యుటీ, వివాహ రుణం
- ప్రజా ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమన్న మంత్రి సురేఖ

**హైదరాబాద్, జూలై 29 :**

దేవాదాయ శాఖ ఉద్యోగుల హక్కుల పరిరక్షణలో, వారికి దక్కాల్సిన ప్రయోజనాలను అందించడంలో ఎప్పుడూ ముందుంటామని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. దేవాదాయశాఖ ప్రతిష్ఠను మరింత ఉన్నతస్థాయికి తీసుకెళ్లే

మిగతా 3వ పేజీలో..






## కాళేశ్వరంపై కెటిఆర్ మాటలు సిగ్గుచేటు

వారి హయాంలోనే కట్టడం.. కూలడం చూశాం

దీనిపై ఇంకా సమర్థించుకోవడం సిగ్గుచేటు

ఎన్‌డీఎస్ఏ నివేదిక మేరకు చర్యలు

మంత్రి ఉత్తమ్ కుమార్


2

## కర్ణాటక సీఎం డీకేతో ఉత్తమ్ భేటీ



2

## మావోయిస్టు పార్టీకి భారీ ఎదురుదెబ్బ



- పార్టీ అగ్రనేత మిసిర్ బెస్రా అరెస్ట్
- 141 కేసుల్లో నిందితుడు.. రూ.2కోట్ల రివార్డు

2

## కర్ణాటక సీఎం డీకేతో ఉత్తమ్ భేటీ

**ఢిల్లీ, జూలై 29 :** ఢిల్లీలోని కర్ణాటక భవన్‌లో కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌తో రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్‌లు బుధవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తుంగభద్ర, కృష్ణ నదీ జలాలు, అంతర్రాష్ట్ర జల అంశాలపై మంత్రి ఉత్తమ్ కుమార్ ఆయనతో కీలకంగా చర్చించారు.





## కాళేశ్వరంపై కెటిఆర్ మాటలు సిగ్గుచేటు


**న్యూఢిల్లీ, జూలై 29 :** కాళేశ్వరం ప్రాజెక్టుపై కేటీఆర్ మాట్లాడటం సిగ్గుచేటని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి విమర్శించారు. నాణ్యత లోపాలతోనే కాళేశ్వరం కట్టారని అన్నారు. వారి హయాంలోనే కట్టడం, కూలడం రెండూ జరిగాయని అన్నారు. దీనిపై ఇంకా సమర్థించుకునే చర్యలు సిగ్గుచేటని అన్నారు. వారు సరిగా కట్టి ఉంటే ఈ సమస్య వచ్చేది కాదని మండిపడ్డారు. బ్యారేజీలో 2..3 టీఎంసీలు నిల్వ చేయమంటే 10 టీఎంసీలు ఎందుకు స్టోర్ చేశారని ప్రశ్నించారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రైతులకు నీళ్లు ఇచ్చేందుకు ఉన్న అన్ని అవకాశాలను ఉపయోగించుకుంటామని స్పష్టం చేశారు. ఎన్‌డీఎస్‌ఏ నివేదిక మేరకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నిపుణుల సాయంతో వీలైనంత త్వరగా బ్యారేజీ మరమ్మతు పనులు పూర్తి చేస్తామన్నారు. కాళేశ్వరంపై అంతర్జాతీయ నిపుణులతో, ఎన్డీఎస్ఏ అధికారులతో చర్చిస్తున్నామని మంత్రి ఉత్తమ్ ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. మూడు బ్యారేజ్‌లను టెస్టింగ్ చేస్తున్నామని చెప్పుకొచ్చారు. ఐఐటీ బాంబే, ఆఫ్రో ఇండియాతో రిహబిలిటేషన్ డిజైన్స్ వర్క్ పూర్తి చేస్తామని వెల్లడించారు. వీలైనంత త్వరగా మరమ్మతులు చేపడతామని తెలిపారు. రైతులకు నీళ్లు ఇవ్వడానికి తాము అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని వివరించారు.కాళేశ్వరాన్ని కేసీఆర్ ప్రభుత్వం సరిగ్గా కడితే ఈ సమస్య వచ్చేది కాదని మంత్రి ఉత్తమ్ అన్నారు. కాళేశ్వరం కూలిపోవడానికి ప్రధాన కారణం నాసిరకం డిజైన్, నాసిరకం నిర్మాణమేనని వెల్లడించారు. మాజీ మంత్రి కేటీఆర్ కంటే తెలివైన మేధావులు తమకు సలహాలు ఇస్తున్నారని చెప్పారు. కాళేశ్వరంపై ఇప్పుడు బీఆర్ఎస్ నేతలు మాట్లాడటం సిగ్గుచేటని విమర్శించారు. తమకు ఎలాంటి రాజకీయాలు చేయాల్సిన అవసరం లేదని చెప్పుకొచ్చారు. గేట్లు ఎత్తిపెట్టి ఫ్రీ ఫ్లోగా ఉండాలనే విషయాన్ని ఎన్డీఎస్ఏ అధికారులు స్పష్టం చేశారని అన్నారు. కాఫర్ డ్యాం కట్టాలా, వద్దా అని ఎన్డీఎస్ఏ అధికారుల సలహా ప్రకారమే నడుచుకుంటామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. కాళేశ్వరంపై నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) సమావేశం ఈనెల 31వ తేదీన నిర్వహిస్తామని పేర్కొన్నారు. సీడబ్ల్యూసీ, తెలంగాణ ప్రభుత్వంతో ఈ సక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. కాళేశ్వరంపై ఎలా ముందుకెళ్లాలనే విషయంపై ఈ సమావేశంలో చర్చిస్తామని అన్నారు. ఎన్డీఎస్ఏ అధికారులు లిఖితపూర్వకంగా ఇచ్చే సూచనల ప్రకారం ముందుకెళ్తామని స్పష్టం చేశారు.హైడ్రాపై ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. హైడ్రా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దగ్గర ఉన్న శాఖనని.. వారే దానిపై నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. హైడ్రాపై ముఖ్యమంత్రి మాట్లాడిన తర్వాత తాను మాట్లాడటం సబబు కాదని చెప్పుకొచ్చారు. మున్సిపల్ శాఖ సీఎం పరిధిలోనే ఉందని, ఆయనే నిర్ణయం తీసుకుంటారని స్పష్టం చేశారు.

## వాయుగుండం ప్రభావం.. పలు జిల్లాల్లో వర్షా లు

**హైదారాబాద్, జూలై 29 :** బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ఉత్తర ఒడిశా, గంగానది పశ్చిమ బెంగాల్ ప్రాంతాలపై కేంద్రీకృతమై పశ్చిమ వాయవ్య దిశగా కదులుతున్నట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. దీని ప్రభావంతో మూడ్రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని పేర్కొంది. అటు నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్న నేపథ్యంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్టు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. గడిచిన 24 గంటల్లో మెదక్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసినట్టు చెప్పారు. ములుగు జిల్లా ఏటూరునాగారంలో అత్యధికంగా 9.64 సెం.మీ, మెదక్ జిల్లా చేగుంటలో 8.11 సెం.మీ, మెదక్‌లో 7.68 సెం.మీ, శంకరంపేటలో 6.71 సెం.మీ, జయశంకర్‌భూపాలపల్లి జిల్లా పాలెంలలో 6.90 సెం.మీ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో 6.14 సెం.మీ చొప్పున వర్షపాతం నమోదైనట్టు వివరించారు. ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని, గురు, శుక్రవారాల్లోనూ బలమైన గాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. ఎల్ నినో కారణంగా జూన్, జూలైలో 49 సెం.మీ లోటు వర్షపాతం నమోదైనట్టు వాతావరణ శాఖ గణాంకాలు వెల్లడించాయి.

**ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో భారీ వర్షా లు**

నిజామాబాద్ : ఉమ్మడి జిల్లావ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. రాత్రి నుంచి ఎడతెరపిలేకుండా కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకల్లోకి వరద పెరుగుతోంది. సిరికొండ మండలంలో కప్పల వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. బ్రిడ్జి వద్ద వరద ప్రవాహానికి అప్రోచ్ రోడ్డు కొట్టుకుపోయింది. భారీ వర్షాలతో నిజాంసాగర్ ప్రాజెక్టులోకి పెద్ద ఎత్తున వరద నీరు వచ్చి చేరుతోంది. గత 24 గంటల్లో ప్రాజెక్టులోకి 6585 క్యూసెక్కుల వరద నీరు చేరింది. పూర్తిస్థాయి నీటిమట్టం 1405 అడుగులు, 17.802 టీఎంసీలు కాగా.. ప్రస్తుత నీటిమట్టం 1395.40 అడుగులు, 7.139 టీఎంసీలుగా నమోదైంది. గత ఏడాది ఇదే రోజు ప్రాజెక్టులో నీటిమట్టం 1391.25 అడుగులు, 4.597 టీఎంసీలుగా ఉన్న విషయం తెలిసిందే. అటు మహబూబ్‌నగర్ జిల్లాలోని జూరాల ప్రాజెక్టుకు కూడా వరద ప్రవాహం పెరుగుతోంది. ప్రాజెక్ట్ ఇన్ ఫ్లోలో 27,000 క్యూసెక్కులు, ఔవుట్ ఫ్లోలో 28,000 క్యూసెక్కులుగా ఉంది. అలాగే ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 318.516 వి□టర్లకు గాను ప్రస్తుత నీటి మట్టం 317.240 వి□టర్లకు చేరింది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 9.657 టీఎంసీలు కాగా ప్రస్తుత నీటి సామర్థ్యం 7.17 టీఎంసీలుగా నమోదైంది. వరద ప్రవాహం నేపథ్యంలో ఎగువ, దిగువ జూరాల జల విద్యుత్ కేంద్రాల్లో పది య□నిట్లలో 395 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది.



## మావోయిస్టు పార్టీకి భారీ ఎదురుదెబ్బ

**భద్రాచలం, జూలై 29:** జార్ఖండ్‌లో మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్‌లో భద్రతా బలగాలు కీలక విజయం సాధించాయి. కేంద్ర రిజర్వ్ పోలీస్ ఫోర్స్ కి చెందిన కోబ్రా 209వ బెటాలియన్ నిర్వహించిన ప్రత్యేక ఆపరేషన్‌లో మావోయిస్టు అగ్రనేత మిసిర్ బేస్రాను అరెస్ట్ చేసినట్లు భద్రతా వర్గాలు వెల్లడించాయి. మిసిర్ బేస్రా నక్సల్స్ సంస్థలో కీలక స్థాయిలో ఉన్న నేతగా, సెంట్రల్ కమిటీ సభ్యుడిగా పనిచేస్తున్నట్లు అధికారులు తెలిపారు. జార్ఖండ్‌లో మావోయిస్టు కార్యకలాపాల నిర్వహణ, వ్యూహాల రూపకల్పనలో అతడికి ముఖ్యమైన పాత్ర ఉందని భద్రతా సంస్థలు భావిస్తున్నాయి. ఈ ఆపరేషన్‌లో మిసిర్ బేస్రాతో పాటు మరో ఇద్దరు నక్సల్స్ నేతలు మోచూ, గౌరవ్ హాన్స్‌దాలను కూడా అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. వీరి అరెస్టుతో రాష్ట్రంలోని నక్సల్ నెట్‌వర్క్‌కు గట్టి దెబ్బ తగిలిందని అధికారులు పేర్కొంటున్నారు. అయితే, మిసిర్ బేస్రా కోసం భద్రతా బలగాలు చాలా కాలంగా ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నాయి. అతడి కోసం జార్ఖండ్‌లోని అడవి ప్రాంతాలు, నక్సల్ ప్రభావిత జిల్లాల్లో గతంలో పలు భారీ ఆపరేషన్లు నిర్వహించారు. మిసిర్ బేస్రా అరెస్ట్ మావోయిస్టు సంస్థకు వ్యూహాత్మకంగా పెద్ద నష్టంగా భావిస్తున్నారు. సెంట్రల్ కమిటీ స్థాయిలో ఉన్న నేత అరెస్ట్ కావడంతో సంస్థ నిర్ణయాలు, క్షేత్రస్థాయి కార్యకలాపాలపై ప్రభావం పడే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. బేస్రాపై పోలీసుల రివార్డులు కూడా ఉన్నట్టు తెలుస్తోంది.



**1985లోనే వలంటీర్‌గా ..**

బెస్రా గ్రాడ్యుయేషన్ పూర్తి చేశాడు. హిందీ, సంతాలి, హో భాషల్లో మాట్లాడగలడు విద్యార్థి దశలోనే అప్పటి మావోయిస్టు కమ్యూనిస్ట్ సెంటర్ (ఎంసీసీ) నేత ప్రశాంత్ బోస్ అలియాస్ కిషన్ దాతో బెస్రాకు పరిచయం ఏర్పడినట్లు పోలీసులు తెలిపారు. ఆయన భావజాలానికి ప్రభావితుడై సంస్థ సమావేశాలకు హాజరయ్యేవాడని పేర్కొన్నారు. 1985లో ధన్‌బాద్‌లోని సింద్రీలో జరిగిన సమావేశంలో వలంటీర్‌గా పనిచేసిన బెస్రా 1986లో ఎంసీసీలో ప్రాథమిక సభ్యత్వం పొందినట్లు పోలీసు రికార్డుల్లో ఉంది. 1990లో సంస్థ ప్రచార కార్యక్రమాలు, కోల్‌కతా ప్రాంత కార్యకలాపాల బాధ్యతలు అతడికి అప్పగించినట్లు అధికారులు తెలిపారు. 1992లో ఝార్ఖండ్‌కు తిరిగి వచ్చిన తర్వాత రాంచీ, పరిసర ప్రాంతాల్లో మావోయిస్టు నెట్‌వర్క్ విస్తరణలో బెస్రా కీలకంగా వ్యవహరించినట్లు పోలీసులు తెలిపారు. 1997లో దక్షిణ ఛోటానాగ్‌పూర్ కమిటీ ఏర్పాటు, 2000లో ఝార్ఖండ్ ప్రాంతీయ కమిటీ ఏర్పాటులో అతడి పాత్ర ఉన్నట్లు పేర్కొన్నారు. 2003లో కేంద్ర కమిటీ సభ్యుడిగా నియమితుడైన బెస్రా 2004లో ఎంసీసీ, పీపుల్స్ వార్ గ్రూప్ విలీనం తర్వాత ఏర్పడిన సీపీఐ (మావోయిస్టు)లో మరింత కీలక స్థానానికి ఎదిగినట్లు పోలీసు రికార్డులు చెబుతున్నాయి.మిసిర్ బేస్రా చాలా కాలం పాటు మావోయిస్టు సంస్థ వ్యూహాలు రూపొందించే నాయకుల్లో ఒకరిగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ముఖ్యంగా ఝార్ఖండ్‌లోని కోల్హాన్, సారండా అటవీ ప్రాంతాల్లో పనిచేసే మావోయిస్టు దళాలను అతడు పర్యవేక్షించినట్లు పేర్కొన్నారు. జరైకేలా, చిన్నానాగ్రా, మనోహర్‌పూర్ తదితర ప్రాంతాల్లో అతడి ప్రభావం ఎక్కువగా ఉన్నట్లు పోలీసు రికార్డులు వెల్లడిస్తున్నాయి. మావోయిస్టు సంస్థకు ఆర్థిక వనరులను సమకూర్చడంలో కూడా బెస్రా కీలక పాత్ర పోషించినట్లు పోలీసులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టే కాంట్రాక్టర్ల నుంచి లెవీ వసూళ్ల వ్యవహారాల్లో అతడి ప్రమేయం ఉన్నట్లు పోలీసు ప్రొఫైల్‌లో పేర్కొన్నారు.


**బెస్రాపై 141 క్రిమినల్ కేసులు**

మిసిర్ బెస్రాపై 141 క్రిమినల్ కేసులు నమోదైనట్లు పోలీసులు తెలిపారు. వీటిలో హత్యలు, హత్యకు కుట్రలు, పోలీసులపై దాడులు, పేలుడు పదార్థాల చట్టం, ఆయుధ చట్టం, యూఏపీఏ, ప్రభుత్వ ఆస్తుల ధ్వంసం, మావోయిస్టు కార్యకలాపాలకు సంబంధించిన కేసులు ఉన్నాయి. పశ్చిమ సింగ్‌భూమ్ జిల్లాలోని గోయిల్‌కేరా పోలీస్ స్టేషన్‌లోనే అత్యధికంగా 39 కేసులు నమోదయ్యాయి. టోంటో పోలీస్ స్టేషన్‌లో 29, చిన్నానాగ్రా, జరైకేలా స్టేషన్లలో చెరో 16 కేసులు, ముఫస్సిల్ పోలీస్ స్టేషన్‌లో 11 కేసులు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. నాలుగు దశాబ్దాలుగా మావోయిస్టు కార్యకలాపాల్లో చురుగ్గా ఉన్న మిసిర్ బెస్రా, ఝార్ఖండ్ పోలీసులు, కేంద్ర భద్రతా సంస్థలకు అత్యంత కీలకమైన మోస్ట్ వాంటెడ్ నేతల్లో ఒకరిగా ఉన్నాడు. అంతేకాకుండా దేశంలో అత్యధిక రివార్డు కలిగిన అగ్రనేతల్లో ఒకరిగా కూడా ఉన్నాడు. సైనిక వ్యూహాలు, దళాల నిర్వహణ, కొత్త క్యాడర్ల నియామకంలో అతడి పాత్ర ఉందని పోలీసులు చెబుతున్నారు. సారండాకోల్హాన్ అడవుల్లో పోలీసులు, సీఆర్పీఎఫ్, ప్రభుత్వ యంత్రాంగంపై జరిగిన పలు దాడులు, హత్యలు, పేలుళ్ల కేసులతో అతడి పేరు ముడిపడి ఉందని అధికారులు తెలిపారు. తాజాగా అతడి అరెస్ట్‌తో మావోయిస్టు కార్యకలాపాలకు పెద్ద దెబ్బ తగిలినట్లు భద్రతా వర్గాలు అంచనా వేస్తున్నాయి.

## ప్రజాస్వామ్యానికి ఓటు హక్కే మూలస్తంభం

**మొదటిపేజీ తరువాయి**

తీసుకెళ్లేలా పకడ్బందీ కార్యాచరణను సిద్ధం చేసినట్లు వెల్లడించారు. ఢిల్లీలోని ఏఐసీసీ జాతీయ కార్యాలయం ఇందిరా భవన్‌లో తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ అధ్యక్షతన టీపీసీసీ సమన్వయ కమిటీ సమావేశం బుధవారం జరిగింది. ఈ భేటీ ముగిసిన అనంతరం డిప్యూటీ సీఎం భట్టి మీడియాతో మాట్లాడారు. సమావేశంలో ప్రధానంగా మూడు అంశాలపై విస్తృత చర్చ జరిగిందని, పార్టీప్రభుత్వ సమన్వయంపై కీలక నిర్ణయాలు తీసుకున్నామని స్పష్టం చేశారు. ముఖ్యంగా ప్రత్యేక ఓటరు నమోదు (ఎసఐఆర్) ప్రక్రియపై రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. పార్టీ నియమించిన బూత్ లెవల్ ఏజెంట్లు(బీఎలఏలు) అత్యంత సమర్థవంతంగా పనిచేస్తున్నారని, వారి పనితీరును ఏఐసీసీ సైతం సమీక్షించి అభినందించిందని చెప్పారు. మిగిలిన ఓటరు నమోదు ప్రక్రియను కూడా వేగంగా పూర్తి చేయాలని ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ సూచించారన్నారు. మరోవైపు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను పార్టీ కేడర్, సంస్థాగత వ్యవస్థ ద్వారా ప్రతి ఇంటికీ చేర్చేందుకు సమావేశంలో ఒక ప్రత్యేక యాక్షన్ ప్లాన్ రూపొందించినట్లు ఆయన వివరించారు. రాబోయే గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల గురించి సమన్వయ కమిటీలో సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిపారు. ముందుగా గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదును వేగవంతం చేయడంతోపాటు ఎమ్మెల్సీ బరిలో నిలిచే ఆశావహుల ఎంపిక పారదర్శకంగా జరిగేలా చూడాలని నిర్ణయించామన్నారు. ఈ ప్రక్రియలో భాగంగా ఆయా జిల్లాల ఇన్‌చార్జి మంత్రులకు కీలక బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. మంత్రులు తమ జిల్లాల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు(డీసీసీ), ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్య నాయకులతో విస్తృతంగా చర్చించి ముగ్గురు సభ్యులతో కూడిన ప్యానెల్‌ను అధిష్ఠానానికి సమర్పించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. మొత్తంగా ఓటరు నమోదు, ప్రభుత్వ పథకాల ప్రచారం, ఎమ్మెల్సీ ఎన్నికల వ్యూహాలపై భేటీలో స్పష్టమైన విధానపరమైన నిర్ణయాలు తీసుకుని వాటి అమలుకు మార్గదర్శకాలు జారీ చేసినట్లు భట్టి విక్రమార్క వివరించారు. 'సర్'పై సమీక్షించామని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. 36 వేల మంది బీఎలఏలను నియమిం చినట్లు చెప్పారు. 50`60 శాతం ఈ పక్రియ పూర్తయిందని, రెండుమ□డు రోజుల్లో 100 శాతం పూర్తవుతుందని వివరించారు. అర్హత గల ఓటర్ల ఓటు హక్కు కాపాడటం తమ లక్ష్యమని చెప్పారు. ఈసారి 'సర' పక్రియ దురుద్దేశంతో జరుగుతున్నదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, సీతక్క, ఏఐసీసీ సెక్రటరీ వంశీచందర్ రెడ్డి, పలువురు ముఖ్య నేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.





## వైటీడీఏ ఎక్స్ అఫీషియో సభ్యుడిగా సీఎస్

- ప్రమాణ స్వీకారం చేయించిన ఆలయ ఈవో

**యాదగిరిగుట్ట, జూలై 29:** రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని బుధవారం దర్శించుకున్నారు. దేవస్థానం(వైటీడీఏ) ఎక్స్‌ఆఫీషియో సభ్యుడిగా ఆలయ ప్రధానాలయంలోని బంగారు వాకిలి వద్ద ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి(ఈఓ) భవానీశంకర్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించి బాధ్యతలను అప్పగించారు. అంతకుముందు వేద పండితులు సంజయ్ జాజు దంపతులకు స్వాగతం పలికి వేదాశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందజేశారు.

## గ్రేటర్ పోరులో 'ఇందిరమ్మ' అస్త్రం!

**మొదటిపేజీ తరువాయి**

ఇళ్ల పథకాన్ని విస్తృతంగా ప్రచారం చేసి లక్షలాది దరఖాస్తులు స్వీకరించింది. నిర్మాణం అనుకున్న స్థాయిలో పూర్తి కాకపోయినా, పేదల్లో సొంతింటి ఆశను నిలబెట్టడంలో ఆ పథకం రాజకీయంగా బీఆర్ఎస్‌కు ప్రయోజనం చేకూర్చిందని విశ్లేషకులు భావిస్తున్నారు. వరుసగా జరిగిన జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఈ అంశం బీఆర్ఎస్‌కు రాజకీయ లాభం చేకూర్చిన అంశంగా గుర్తిస్తున్నారు.

**కాంగ్రెస్ కొత్త వ్యూహం**

ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రూ.5 లక్షల ప్రభుత్వ సబ్సిడీతో 528 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని ప్రకటించింది. ప్రధాన ప్రతిపక్షాలైన బీఆర్ఎస్, బీజేపీ ఓటు బ్యాంకును దెబ్బతీసేందుకు నగరంలోని సొంతిల్లు లేని నిరుపేదలను ఆకర్షించడమే ఈ నిర్ణయం వెనుక ప్రధాన ఉద్దేశంగా రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఎన్నికల ముందు దరఖాస్తులు, సర్వేలు, లబ్ధిదారుల ఎంపిక వంటి ప్రక్రియల ద్వారా ప్రజల్లో సానుకూల వాతావరణం కల్పించాలనే ప్రయత్నంగా దీన్ని చూస్తున్నారు.

పాత 2బీహెచ్‌కే ఇళ్ల పరిస్థితి?

బీఆర్ఎస్ హయాంలో కొల్లూరు, రాంపల్లి, జవహర్‌నగర్ తదితర ప్రాంతాల్లో నిర్మాణం పూర్తయినా ఇంకా పంపిణీ కాని వేలాది డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పరిస్థితి ఏమిటనే ప్రశ్న కూడా తలెత్తుతోంది. ఆ ఇళ్లను అర్హులకు పంపిణీ చేస్తే రాజకీయంగా బీఆర్ఎస్‌కు క్రెడిట్ వెళ్లే అవకాశం ఉందనే అభిప్రాయాలు ఉన్నాయి. దీంతో ప్రభుత్వం పాత ఇళ్ల పంపిణీపై దృష్టి పెడుతుందా? లేక కొత్త ఇందిరమ్మ ఇళ్లకే ప్రాధాన్యత ఇస్తుందా? అన్నది ఆసక్తికరంగా మారింది.

ఆర్థిక భారం.. అమలే అసలు పరీక్ష

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు పూర్తిగా ఉచితంగా అందిస్తామని గత ప్రభుత్వం ప్రకటించగా, ఇందిరమ్మ ఇళ్ల పథకంలో లబ్ధిదారుడు రూ.6 లక్షలు భరించాల్సి రావడం చర్చనీయాంశమవుతోంది. ఈ మొత్తాన్ని సమకూర్చుకోవడం పట్టణ పేదలకు ఎంతవరకు సాధ్యమనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. దరఖాస్తు రుసుము, ముందస్తు డిపాజిట్ చెల్లించినా, చివరకు ఆర్థిక భారంతో




చాలామంది వెనక్కి తగ్గే అవకాశం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

హామీలు కాదు.. అమలే కీలకం

గత అనుభవాల నేపథ్యంలో కేవలం దరఖాస్తులు స్వీకరించడం మాత్రమే ప్రజలను ఆకట్టుకునే పరిస్థితి లేదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. దరఖాస్తులు స్వీకరించడం తొలి అడుగు మాత్రమేనని, అర్హులకు వేగంగా ఇళ్లను కేటాయించి తాళాలు అందించినప్పుడే అది రాజకీయంగా ఓట్లుగా మారుతుందని అభిప్రాయపడుతున్నారు. రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఈ పథకం ఎంత మేరకు రాజకీయ లాభం చేకూరుస్తుందనేది అమలు వేగంపైనే ఆధారపడి ఉంటుందని విశ్లేషిస్తున్నారు.

# దేవాదాయ శాఖలో మరోసారి పదోన్నతుల పండగ



మొదటిపేజీ తరువాయి

దిశగా కార్యాచరణను అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. బొగ్గులకుంటలోని తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియం(దేవులపల్లి రామానుజరావు కళామందిరం) వేదికగా బుధవారం జరిగిన ఉద్యోగుల పదోన్నతుల కార్యక్రమానికి మంత్రి సురేఖ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దేవాదాయ శాఖలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ఇకపై స్వాతంత్ర్య దినోత్సవం లేదా గణతంత్ర దినోత్సవం సందర్భంగా అవార్డులు, రివార్డులు అందించేలా కార్యాచరణను రూపొందించాలని దేవాదాయ శాఖ డైరక్టర్ హనుమంతరావును ఆదేశించారు. 48మంది ఉద్యోగులు గ్రేడ్3 ఈవోలుగా, ఇద్దరు గ్రేడ్2 ఈవోలుగా, ఒకరు గ్రేడ్1 ఈవోలుగా మంత్రి సురేఖ చేతుల మీదుగా పదోన్నతుల ఉత్తర్వులను అందుకున్నారు. వీరితోపాటు అర్చక సంక్షేమ నిధి ద్వారా అర్హులైన 15మంది అర్చకులకు(వారి కటుంబ సభ్యులు) పదవీ విరమణ, మరణ గ్రాట్యుటీ, వివాహ రుణం మంజూరు ఉత్వర్వులను మంత్రి సురేఖ అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇవాళ గ్రేడ్3 ఈవోలుగా పదోన్నతులు అందుకున్నవారితో కలిపి గతంలో గ్రేడ్1, గ్రేడ్2 కేటగిరీల్లోనూ పదోన్నతులు ఇవ్వడం ద్వారా మొత్తం 168మంది ఉద్యోగులకు కార్యనిర్వహణాధికారులుగా పదోన్నతి కల్పించి ఉద్యోగుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపామని స్పష్టం చేశారు. సరిగ్గా పది రోజుల క్రితం రవీంద్ర భారతి వేదికగా వేద పండితులు, అర్చకులు, పరిచారకులు, డోలు, సన్నాయి కళాకారులు తదితర 191 ధార్మిక నియామక ఉత్తర్వులు అందజేసిన విషయాన్ని గుర్తు చేశారు. అర్చక సంక్షేమ నిధి కింద పదవీ విరమణ, మరణ గ్రాట్యుటీని రూ.8 లక్షల నుంచి రూ.12 లక్షలకు పెంచడంతోపాటు అంత్యక్రియల సహాయాన్ని రూ.20 వేల నుంచి రూ.30 వేలకు పెంచి అర్చక కుటుంబాలకు మరింత భరోసా కల్పించామని మంత్రి తెలిపారు. ఇది ప్రజా ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమన్నారు. సరస్వతి నది ఆది, అంత్య పుష్కరాలను విజయవంతంగా నిర్వహించామని, గోదావరి పుష్కరాలు 2027, కష్ణా పుష్కరాలు (2028) కోసం ఇప్పటికే ప్రణాళికాబద్ధంగా కార్యాచరణను అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. దశాబ్దాల నిరీక్షణకు తెరపడడంతో ఈవోలుగా పదోన్నతులు అందుకున్న ఉద్యోగులు భావోద్వేగానికి లోనయ్యారు. తమ ఉద్యోగ జీవితంలో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూసిన గుర్తింపు లభించడంతో వారంతా మంత్రి సురేఖకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, డైరక్టర్ హనుమంతరావులపై ప్రశంసల జల్లు కురిపించారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ డైరెక్టర్ హనుమంతరావు, దేవాలయ పాలనా సంస్థ (సిటా) డైరక్టర్ చిలకపాటి విజయ రాఘవాచార్యులు, ఆ□ర్జేసీ రామకృష్ణారావు, డిప్యూటి కమిషనర్ వినోద్ రెడ్డి, అడిషనల్ కమిషనర్లు జ్యోతి, శ్రీనివాస్, ఈవోల సంఘం అధ్యక్షుడు నరేందర్, టెంపుల్ ఎంప్లాsT□స్ అసోసియేషన్ అధ్యక్షుడు రంగారెడ్డి, దేవాదాయ శాఖ అర్చక ఉద్యోగ జాక్ కన్వీనర్ డి.వి.ఆర్.శర్మ, పలువురు దేవాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# పులుల సంరక్షణలో అందరూ భాగస్వాములవ్వాలి

- **భూమి సమస్త జీవరాశుల ఉమ్మడి నివాసం**
- **అటవీ శాఖ మంత్రి సురేఖ**



**మేడ్చల్, జూలై 29:**

పులుల సంరక్షణ పట్ల సమాజంలోని అన్ని వర్గాలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. ఈ భూమి మనుషుల ఆవాసం మాత్రమే కాదని, సమస్త జీవరాశుల ఉమ్మడి నివాసం అని గుర్తించి ప్రకృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు రావాలని కోరారు. అంతర్జాతీయ పులుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా దూలపల్లిలోని స్టేట్ ఫారెస్ట్ అకాడమీలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను మంత్రి తిలకించారు. పులుల సంరక్షణకు సంబంధించిన లఘు చిత్రాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూలై 29న ప్రపంచ పులుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. పులుల సంరక్షణ ప్రాధాన్యతపై ప్రపంచవ్యాప్తంగా అవగాహన పెంపొందించేందుకు 2010లో రష్యాలోని సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో ప్రారంభమైన ఈ కార్యక్రమం నేడు ప్రకృతి పరిరక్షణకు ఒక గొప్ప వేదికగా నిలిచిందన్నారు. పులి అటవీ సంపదకు ప్రతీక అని, పులిని పరిరక్షించడమంటే అడవిని, పర్యావరణాన్ని, జీవవైవిధ్యాన్ని, భావితరాల భవిష్యత్తును పరిరక్షించడమేనని అన్నారు. వేట, అడవుల నరికివేత, అక్రమ రవాణా వంటి కారణాలతో వాటి సంఖ్య తీవ్రంగా తగ్గిపోయిందని మంత్రి సురేఖ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిని మార్చేందుకు నాటి ప్రధాని ఇందిరా గాంధి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 1972లో వన్యప్రాణి సంరక్షణ చట్టాన్ని, 1973లో 'ప్రాజెక్ట్ టైగర'ను ప్రారంభించి దేశవ్యాప్తంగా పులుల సంరక్షణకు బలమైన చర్యలు చేపట్టారని వివరించారు. ఈ చర్యల ఫలితంగానే నేడు భారతదేశం ప్రపంచ పులుల సంరక్షణలో అగ్రగామిగా నిలిచిందని మంత్రి తెలిపారు. ప్రస్తుతం ప్రపంచంలోని మొత్తం పులుల్లో సుమారు 75 శాతం పులులు భారత దేశంలోనే ఉన్నాయని, దేశంలో ప్రస్తుతం 58 టైగర్ రిజర్వులు విజయవంతంగా పనిచేస్తున్నాయని తెలిపారు. రాష్ట్రానికి కూడా ఈ విషయంలో విశిష్టమైన స్థానం ఉందని మంత్రి అన్నారు. అమ్రాబాద్, కవ్వాల్ టైగర్ రిజర్వులు దేశంలోనే ప్రాముఖ్యత కలిగిన పులుల అభయారణ్యాలుగా గుర్తింపు పొందాయని చెప్పారు. అటవీ సంపదను పరిరక్షించడంలో నిబద్ధత, నిజాయతీ, సేవాభావంతో పనిచేసి భావితరాలకు పచ్చని తెలంగాణను అందించాలని మంత్రి దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో అటవీదళాల ప్రధాన సంరక్షణాధికారి వినయ్ కుమార్, కొండా లక్ష్మణ్ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్ లర్ దండా రాజిరెడ్డి, సీసీఎఫ్ (డెవలప్‌మెంట్) రత్నాకర్ జౌహరి, సీసీఎఫ్ టీజీఎసఎఫఎ డైరెక్టర్ ప్రియాంక వర్గీస్, సీసీఎఫ్ ఎన్ క్షితిజ, టైగర్ సెల్ రీసర్చ్ సైంటిస్ట్ అయాన్ సాధు, అమ్రాబాద్ ఫీల్డ్ డైరెక్టర్ ప్రసాద్, కవాల్ టైగర్ రిజర్వ్ ఫీల్డ్ డైరెక్టర్ శాంతారాం అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు. అటవీ సంపద, వన్య ప్రాణుల సంరక్షణలో విశేష కృషి చేసిన పలువురు అటవీ శాఖ ఉద్యోగులకు ప్రశాంస పత్రంతోపాటు, రివార్డును మంత్రి సురేఖ అందించారు. అంతర్జాతీయ పులుల సంరక్షణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన చిత్ర లేఖన పోటీలో గెలిచిన విద్యార్థులకు మంత్రి సురేఖ ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు.

# తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి

**హైదరాబాద్, జూలై 29 :**


తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ దేశం మరింత పురోగతి పథంలో ముందుకు సాగాలని సాయిబాబా ఆశీస్సులు కోరుకున్నానని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు తెలిపారు. గురుపూర్ణిమ సందర్భంగా సాయిబాబా ఆలయాల్లో ఆయన బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. హైదరాబాద్‌లోని దిల్‌సుఖ్‌నగర్, సికింద్రాబాద్ పద్మారావు నగర్‌లోని సాయిబాబా ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, దేశ శ్రేయస్సు కోసం సాయిబాబా ఆశీస్సులు కోరుతూ ప్రార్థనలు చేసినట్లు తెలిపారు. గురుపూర్ణిమ పర్వదినం సందర్భంగా సాయిబాబా ఆశీస్సులు పొందడం ఆనందంగా ఉందని, తెలంగాణ ప్రజలందరూ సుభిక్షంగా, సశ్యశ్యామలంగా ఉండాలని మన స్ఫూర్తిగా ప్రార్థించానని చెప్పారు. ముఖ్యంగా మన రైతులు పంటలతో సంతోషంగా ఉండాలి.. మహిళలు భద్రంగా, గౌరవంగా జీవించాలి.. యువతకు మంచి అవకాశాలు, ఉజ్వల భవిష్యత్తు కలగాలి.. ప్రతి కుటుంబం ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని సాయిబాబాను వేడుకున్నానన్నారు.

**గురు వందన కార్యక్రమంలో..**

గురుపూర్ణిమ పర్వదినాన్ని పురస్కరించుకుని బీజేపీ తెలంగాణ దేవాదాయ ప్రకోష్ఠ ఆధ్వర్యంలో బేగంపేటలోని పుష్పగిరి మహా సంస్థానంలో నిర్వహించిన గురు వందన కార్యక్రమంలో రామచందర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూజ్య జగద్గురు అభినవోద్దండ విద్యాశంకర భారతీ స్వామీజీకి పూర్ణకుంభ స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సత్కరించి ఆశీర్వాదాలు పొందారు.

# చెరకు పంట విస్తీర్ణాన్ని పెంచాలి

- **పరిశ్రమల పునరుద్ధరణకు ప్రణాళిక రూపొందించాలి**
- **సీఎస్ సంజయ్ జాజు**



**హైదరాబాద్, జూలై 29 :**

రాష్ట్రంలో చెరకు పంట విస్తీర్ణాన్ని గణనీయంగా పెంచడంతోపాటు చక్కెర పరిశ్రమల పునరుద్ధరణ, వాటి ఉత్పాదక సామర్థ్యాన్ని మరింత మెరుగుపరిచేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో షుగర్ పరిశ్రమల పునరుద్ధరణ, చెరకు పంట విస్తీర్ణం పెంపు కోసం ప్రభుత్వం జారీ చేసిన జీవో 86 ప్రకారం ఏర్పాటు చేసిన కమిటీ సమావేశం సచివాలయంలో ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా సంజయ్ జాజు మాట్లాడుతూ రాష్ట్రంలో మొత్తం 12 చక్కెర కర్మాగారాలు ఉండగా ప్రస్తుతం ఏడు మాత్రమే పనిచేస్తున్నాయని తెలిపారు. ఆ పరిశ్రమలు పూర్తి సామర్థ్యంతో పనిచేయాలంటే ఏటా సుమారు 50 లక్షల మెట్రిక్ టన్నుల చెరకు అవసరమవుతుందని, ప్రస్తుతం రాష్ట్రంలో 20 లక్షల మెట్రిక్ టన్నుల చెరకు మాత్రమే ఉత్పత్తి అవుతోందని వివరించారు. వరి పంటతో పోలిస్తే చెరకు సాగుకు తక్కువ నీరు అవసరమవుతుందని, డ్రిప్ ఇరిగేషన్ వంటి ఆధునిక సాగు పద్ధతులను అవలంబిస్తే దిగుబడులు పెరగడంతోపాటు సాగు వ్యయం కూడా తగ్గుతుందని పేర్కొన్నారు. 202627 వ్యవసాయ సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 19 వేల మంది రైతులు 26 వేల హెక్టార్లలో చెరకు సాగు చేస్తున్నట్లు తెలిపారు. చెరకు సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు, చక్కెర పరిశ్రమలకు అవసరమైన చెరకు లభ్యతను మెరుగుపరచేందుకు ఇతర రాష్ట్రాల్లో అమలు చేస్తున్న ప్రోత్సాహకాలు, విధానాలను సమగ్రంగా అధ్యయనం చేసి నివేదికను త్వరగా సమర్పించాలని అధికారులను ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. రైతు ప్రతినిధులు మాట్లాడుతూ చెరకు రైతులకు కూడా వరి రైతులకు అందిస్తున్న తరహాలో టన్నుకు రూ.500 ప్రోత్సాహకం అందించాలని కోరారు. చెరకు సాగులో అధిక పెట్టుబడి, వ్యవసాయ కూలీల కొరత ప్రధాన సవాళ్లుగా మారాయని వివరించారు. చెరకు ద్వారా చక్కెరతో పాటు ఇథనాల్, విద్యుత్ ఉత్పత్తి కూడా సాధ్యమవుతుందంటూ ఈ రంగానికి మరింత ప్రోత్సాహం అందించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శి కృష్ణ ఆదిత్య, వ్యవసాయ శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

**నాలుగు ఇండస్ట్రియల్ పార్కుల ఏర్పాటుకు ప్రతిపాదనలు**

భారత్ ఔద్యోగిక్ వికాస్ యోజన(భవ్య) పథకంలో భాగంగా రాష్ట్రంలో నాలుగు ఇండస్ట్రియల్ పార్కుల ఏర్పాటుకు ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వానికి సమర్పిస్తున్నామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ భవ్య పథకంలో భాగంగా రాష్ట్రంలో ఏర్పాటు చేసే ఇండస్ట్రియల్ పార్కుల పురోగతిపై సచివాలయంలో సంబంధిత ఉన్నతాధికారులతో సీఎస్ బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవ్య పథకంలో మొదటి దశలో భాగంగా రాష్ట్రంలో ఏర్పాటు చేసే నాలుగు ఇండస్ట్రియల్ పార్కులకు సంబంధించిన పూర్తి ప్రాజెక్టు రిపోర్టులను కేంద్రానికి నెలాఖరులోగా అందజేస్తున్నామని తెలిపారు. ఒక్కో పార్కు 500 ఎకరాలకన్నా అధిక విస్తీర్ణంలో ఉంటుందని, ఇందుకుగాను భూసేకరణ ఇతర ఏర్పాట్లన్నీ పూర్తి చేశామని తెలిపారు. వీటిలో కందుకూరు మండలం తిమ్మాపూర్, ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు, ఘట్కేసర్ మండలం మాదారం, చౌటుప్పల్ మండలం దండు మైలారం ఉన్నాయన్నారు. వీటిలో ఎలక్ట్రానిక్, సాఫ్ట్‌వేర్ తదితర రంగాలకు చెందిన పరిశ్రమల ఏర్పాటుకు పలు ప్రముఖ కంపెనీలు ముందుకొచ్చాయని తెలిపారు. వీటితోపాటు మరో 16 ప్రాంతాల్లో ఇండస్ట్రియల్ పార్కుల ఏర్పాటుకు ప్రతిపాదనలు రూపొందిస్తున్నామని వివరించారు. సమావేశంలో ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, పరిశ్రమలు, వాణిజ్య శాఖ ప్రత్యేక కార్యదర్శి కృష్ణ ఆదిత్య, చేనేత, పరిశ్రమల శాఖ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి, సిక్తా పట్నాయక్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# తెలంగాణ ప్రాజెక్టులకు భారీ ఊరట

మొదటిపేజీ తరువాయి

ఆ ఉత్తర్వు ఆధారంగా ఇప్పటికే మంజూరైన పర్యావరణ అనుమతులన్నీ పూర్తిగా చెల్లుబాటులోనే ఉంటాయని స్పష్టం చేసింది. ఈ తీర్పు భవిష్యత్తుకు మాత్రమే వర్తిస్తుందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. దీంతో తెలంగాణలో కొనసాగుతున్న ఈ కీలక సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలకు ఎలాంటి చట్టపరమైన ఆటంకం ఉండదని స్పష్టత వచ్చింది. అదే సమయంలో భవిష్యత్తులో చేపట్టే కొత్త ప్రాజెక్టులకు ముందస్తు పర్యావరణ అనుమతులు తప్పనిసరిగా ఉండాలని న్యాయస్థానం పేర్కొంది. కార్యనిర్వాహక ఉత్తర్వుల ద్వారా చట్టాలను భర్తీ చేయడం సాధ్యంకాదని వ్యాఖ్యానించిన ధర్మాసనం.. అత్యవసర పరిస్థితుల్లో మినహాయింపులు ఇవ్వాలంటే కేంద్రప్రభుత్వం చట్టబద్ధమైన నోటిఫికేషన్ జారీ చేయాల్సిందేనని సూచించింది. ఇప్పటికే పూర్తయిన లేదా నిర్మాణంలో ఉన్న కీలక ప్రాజెక్ట్ పనులకు ఎలాంటి అంతరాయం ఉండదని న్యాయస్థానం పేర్కొనడంతో తెలంగాణ ప్రభుత్వం, సాగునీటి ప్రాజెక్టులకు ఇది కీలక ఊరటనిచ్చిన తీర్పుగా భావిస్తున్నారు.

**సుప్రీం తీర్పుపై మంత్రి తుమ్మల హర్షం**

తెలంగాణ ఇరిగేషన్ ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు ఇవ్వాలన్న సుప్రీం కోర్టు తీర్పుపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ తీర్పుతో ఖమ్మం జిల్లాలోని సీతమ్మ సాగర్ ప్రాజెక్టుకు లైన్ క్లియర్ అయినట్లేనన్నారు. సీతమ్మ ప్రాజెక్టు ద్వారా 36.37 టీఎంసీల నీరు నిల్వ చేసి 6.74 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించవచ్చని, 282.80 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయవచ్చునని తెలిపారు. రాష్ట్ర ఇరిగేషన్ ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతుల కోసం కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కు, సంబంధిత అధికారులకు మంత్రి తుమ్మల ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# 7 వేల మంది విద్యార్థులకు హెచ్ఐవీ..

- **కర్ణాటకలో కలకలం**
- **యువతలో పెరుగుతున్న కేసులతో అప్రమత్తమైన ప్రభుత్వం**
- **18–25 ఏళ్ల వయసు వారిలో 7 వేలకుపైగా కేసులు**
- **రాష్ట్రవ్యాప్తంగా కాలేజీల్లో ప్రత్యేక అవగాహన, ఆరోగ్య శిబిరాలు**
- **విద్యార్థి సమ్మతితోనే హెచ్ఐవీ పరీక్షలు**
- **క్యూఆర్ కోడ్ ద్వారా సెల్ఫ్ రిస్క్ అసెస్‌మెంట్ సౌకర్యం**
- **ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స అందించడమే లక్ష్యం**

**బెంగళూరు, జూలై 29:**

కర్ణాటకలో యువతలో హెచ్ఐవీ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ప్రధానంగా 18 నుంచి 25 ఏళ్ల లోపు గల విద్యార్థులు, యువకులు ఏడు వేలకు మందికి పైగా హెచ్ఐవీ పాజిటివ్ ఉన్నట్లు తేలింది. దీంతో కర్ణాటక ప్రభుత్వం అప్రమత్తమై అత్యవసర చర్యలకు దిగింది. రాష్ట్రవ్యాప్తంగా ఇంజినీరింగ్, డిగ్రీ కళాశాలల్లో హెచ్ఐవీపై అవేర్నెస్ కార్యక్రమాలు, కౌన్సెలింగ్, స్వచ్ఛంద పరీక్షా శిబిరాలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది. అయితే విద్యార్థుల పూర్తి సమ్మతి లేకుండా ఎలాంటి హెచ్ఐవీ పరీక్షలు నిర్వహించబోమని స్పష్టం చేసింది.

**కాలేజీల్లో ప్రత్యేక కార్యక్రమాలు**

కర్ణాటక రాష్ట్ర ఎయిడ్స్ నివారణ సంఘం సిఫార్సుల మేరకు విశ్వేశ్వరయ్య సాంకేతిక విశ్వవిద్యాలయం, కాలేజియేట్ విద్యాశాఖ సంయుక్తంగా ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు ఇంజినీరింగ్, డిగ్రీ కళాశాలల్లో సమగ్ర ఆరోగ్య శిబిరాలు నిర్వహించనున్నాయి. హెచ్ఐవీపై అవగాహన కల్పించడం, స్వచ్ఛందంగా పరీక్షలు చేయించుకునేలా ప్రోత్సహించడం, వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స అందించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు.

**ఆందోళన కలిగిస్తున్న గణాంకాలు**

కర్ణాటక రాష్ట్ర ఎయిడ్స్ నివారణ సంఘం గణాంకాల ప్రకారం 18 నుంచి 35 ఏళ్ల వయసు వారిలో హెచ్ఐవీ కేసులు వేగంగా పెరుగుతున్నాయి. 2023-24లో 44,500 మంది హెచ్ఐవీతో జీవిస్తుండగా, 2025-26 నాటికి ఆ సంఖ్య 66,600కు చేరింది. ముఖ్యంగా 18 నుంచి 25 ఏళ్ల మధ్య వయసు గల 7 వేలకుపైగా విద్యార్థులు, యువత ఇటీవల హెచ్ఐవీ పాజిటివ్‌గా నిర్ధారణ కావడం ప్రభుత్వాన్ని అప్రమత్తం చేసింది.

**దేశంలో మూడో స్థానంలో కర్ణాటక**

జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ గణాంకాల ప్రకారం హెచ్ఐవీతో జీవిస్తున్న వారి సంఖ్యలో కర్ణాటక దేశంలో మూడో స్థానంలో ఉంది. రాష్ట్రంలో సుమారు 2.60 లక్షల మంది హెచ్ఐవీతో జీవిస్తుండగా, వారిలో 2.05 లక్షల మంది మాత్రమే యాంటీ రెట్రోవైరల్ థెరపీ చికిత్స పొందుతున్నారు. మరో 54 వేల మందికి తమకు హెచ్ఐవీ సోకిన విషయం తెలియకపోవచ్చని ఆరోగ్య శాఖ అంచనా వేస్తోంది.

**స్వచ్ఛంద పరీక్షలకే ప్రాధాన్యం**

కాలేజీల్లో హెచ్ఐవీ పరీక్షా శిబిరాలు నిర్వహించినప్పటికీ పరీక్షలు తప్పనిసరి కావని ప్రభుత్వం స్పష్టం చేసింది. విద్యార్థి పూర్తి అవగాహనతో అంగీకారం తెలిపిన తర్వాత మాత్రమే పరీక్ష నిర్వహిస్తారు. వ్యక్తిగత గోప్యతను పరిరక్షిస్తూ స్వచ్ఛంద పరీక్షలను ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యమని అధికారులు తెలిపారు.

**క్యూఆర్ కోడ్‌తో రిస్క్ అంచనా**

హెచ్ఐవీపై అవగాహన పెంచేందుకు కర్ణాటక రాష్ట్ర ఎయిడ్స్ నివారణ సంఘం క్యూఆర్ కోడ్ ఆధారిత సెల్ఫ్ రిస్క్ అసెస్‌మెంట్ టూల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. విద్యార్థులు క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి తమ ప్రమాద స్థాయిని గోప్యంగా అంచనా వేసుకోవడంతో పాటు అవసరమైతే సమీపంలోని పరీక్షా కేంద్రాలు, ఆరోగ్య సేవల వివరాలను కూడా తెలుసుకోవచ్చు.

**'ఎయిడ్స్ సురక్ష' కార్యక్రమం**

'మొబిలైజేషన్ ఫర్ ఎయిడ్స్ సురక్ష' కార్యక్రమంలో భాగంగా ఈ ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నారు. హెచ్ఐవీతో జీవిస్తున్న వారిలో 95 శాతం మందికి తమ ఆరోగ్య పరిస్థితిపై అవగాహన కల్పించడం, పాజిటివ్‌గా నిర్ధారణైన ప్రతి ఒక్కరికీ చికిత్స అందించడం, వైరల్ లోడ్‌ను నియంత్రణలోకి తీసుకురావడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని అధికారులు వెల్లడించారు. యువతలో హెచ్ఐవీ వ్యాప్తిని తగ్గించేందుకు ఈ చర్యలు కీలకంగా మారనున్నాయని ప్రభుత్వం భావిస్తోంది.



## సంపాదకీయం




# పరీక్షల బిల్లుతో సమస్య సమసిపోయేనా?

### కేవలం శిక్షలపైనే తప్ప సంస్కరణలపై లేని ప్రభుత్వ దృష్టి

### ఎన్టీఏ వైఫల్యాలు, కోచింగ్ మాఫియాపై మౌనం వీడని విపక్షాలు

### విద్యా వ్యవస్థ సమూల ప్రక్షాళనకు బలమైన ప్రజా ఉద్యమాలే మార్గం

పిల్లికి చెలగాటం.. ఎలుకకు ప్రాణ సంకటం అన్నట్లుగా మన పరీక్షల విధానం మారింది. ఇటీవల నీట్ ప్రవేశ పరీక్షల లీక్‌తో మన పరీక్షల విధానం ఎంత డొల్లగా ఉందో తేలిపోయింది. డబ్బులకు కక్కుర్తి పడే లెక్చరర్లు ఉండడం దౌర్భాగ్యం. విద్యార్థులు ఏమైతేనేమి మనకు కాసులు రాలుతున్నాయని పేపర్లను లీక్ చేస్తున్నారు. ఈ క్రమంలో ఇటీవలి నీట్ పేపర్ లీక్‌తో కాక్రోచ్ పార్టీ ఉద్యమించడం, అంతే స్పీడ్‌గా ఇప్పుడు పార్లమెంటులో పేపర్ లీక్ నిరోధక బిల్లుపై చర్చ సాగుతోంది. ఈ చర్చలో గమనించిన విషయమేమిటంటే విపక్షాలకు కూడా పకడ్బందీ విధానం ఎలా అమలు చేయాలన్న దానిపై అవగాహన లేదని తేలిపోయింది. చర్చలో పాల్గొన్న ప్రియాంక గాంధీ, రాహుల్ గాంధీ, గగోయ్, అఖిలేశ్ యాదవ్‌లు విమర్శలు చేశారే తప్ప పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అసవరమైన సూచనలు చేయలేక పోయారు. కాక్రచ్ ఉద్యమాన్ని ముందుకేసుకుని ప్రభుత్వాన్ని తూర్పారాబట్టడం మాత్రమే చేస్తున్నారు. పరీక్షలను ఎలా పకడ్బందీగా ఎలా నిర్వహించాలో నిర్మాణాత్మక సూచనలు చేయలేదు. ప్రభుత్వం కూడా ఎంతసేపు శిక్షలపైనే దృష్టి పెట్టింది తప్ప, పరీక్షలను పక్కాగా నిర్వహించడం ఎలా అన్నదానిపై దృష్టి సారించడం లేదు. నిజంగానే ఆదరాబాదరాగా తెచ్చిన ఈ బిల్లులో కఠిన శిక్షలతో పాటు, పరీక్షలను సంస్కరించే విధంగా నిబంధనలు పొందుపర్చాలి. నీట్ పరీక్ష పేపర్ లీకేగీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాగీనామా చేయాల్సి వచ్చింది. అయితే మంత్రి రాగీనామాతోనే భ్రష్టుపట్టిన మన దేశ విద్యా వ్యవస్థ మారిపోదు. పరీక్ష పేపర్ లీకేగీలు, అవకతవకలు, అవినీతి వంటి సమస్యలు తొలగిపోవాటంలే పరీక్షల విధానంలో మార్పులు రావాలి. ఎందుకంటే పేపర్ లీకేగీలకు మూలం డబ్బుల మాయగా ఉంది. ఈగీగా డబ్బు సంపాదించే క్రమంలో ఇలాంటి దురాగతాలకు పాల్పడుతున్నారు. మెడికల్ కాలేగీల ప్రవేశానికి లక్షల మంది రాసే పరీక్షను నిర్వహించే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ చట్టబద్దతను సమీక్షించాలి. వాస్తవానికి ఎన్టీఏ అనేది ఒక అకడమిక్ బాడీ కూడా కాదని ఎంతమందికి తెలుసు. ప్రజాస్వామ్యబద్ధంగా ఏర్పాటైన సంస్థ అంతకన్నా కాదు. కేవలం కేంద్ర ప్రభుత్వ నియామక సంస్థ మాత్రమే అని ఇక్కడ గుర్తించాలి. దానికంటూ స్వతంత్రత, స్వయంప్రతిపత్తి ఏమీ లేవు. అలాంటి సంస్థకు దేశంలోని నీట్‌తో సహా అనేక ప్రవేశ పరీక్షలను, పోటీ పరీక్షలను నిర్వహించే బాధ్యతను ప్రభుత్వం అప్పగించింది. ఈ కారణంగా దేశ విద్యారంగాన్నంతా కేంద్ర ప్రభుత్వం అధీనంలోకి తెచ్చుకునే అధికారాల కేంద్రీకరణ విధానం. అందువల్లనే పరీక్షలలో అక్రమాలు, అవకతవకలు, అవినీతి వ్యవహారాలు సాగుతున్నాయి. నీట్ కోచింగ్ సెంటర్స్‌ను నిర్వహిస్తున్న వారే నీట్ పేపర్ సెట్టర్స్‌గా అవతారమెత్తారంటే ఎన్టీఏ కేంద్రంగా కోచింగ్ మాఫియా ఏ స్థాయిలో బలంగా వేళ్లూనుకుందో చెప్పవచ్చు. ఈ విధమైన వేల కోట్ల రూపాయల అవినీతి వ్యాపారం సాగుతుఓంది. అధికారుల అండదండలు లేకుండా ఇది జరు9గుతందని అనుకోవడానికి లేదు. అందువల్ల ఈ ఎన్టిఏ స్థానంలో ప్రస్తుతం బిల్లు ఏ రకంగా ఉంటుందో తెలియదు. పార్లమెంటులో చర్చ సాగుతున్నా సీరియస్‌నెస్ కానరావడం లేదు. బిల్లులో కేంద్రాన్ని విమర్శించడం తప్ప నిర్మాణాత్మక సూచనలు చేయడంలో విపక్ష పార్టీలు విఫలం అయ్యాయి. కావున ఎన్టీఏ ఉనికిని, దాని చుట్టూ బలంగా అల్లుకొని ఉన్న అవినీతి చట్రాన్ని బ్రద్దలు కొట్టాలి. లేదంటే కంటితుడుపు చర్యగా పేపర్ లీకేగీలో దళారి పాత్ర పోషించిన కొద్దిమంది నేరస్తులను బలి ఇవ్వడం, ఎన్టీఏలోని కొద్దిమంది అధికారులను తొలగించడం వంటి కసరత్తుగా మిగిలి పోతుంది. ఇంత ఆగ్రహం, ఆందోళన చెలరేగిన నేపథ్యంలో అసమర్థ ఎన్టీఏను రద్దుచేసి, తిరిగి రాష్ట్రాల స్థాయిలోనే మెడికల్ అడ్మిషన్స్‌కు ప్రవేశ పరీక్ష నిర్వహించాలనే డిమాండ్‌ను కూడా పునఃపరిశీలించడం అవసరం. ఉమ్మడి జాబితాలోని విద్యపై రాష్ట్రాల హక్కులను హరిస్తున్న, రాజ్యాంగ ఫెడరల్ సూత్రాలను కాలరాస్తున్న విద్యా కేంద్రీకరణ విధానానికి అడ్డుకట్ట వేయడం సాధ్యమవుతుంది. పేపర్ లీకేజి సమస్య అనేది నేడు కొత్తగా తలెత్తినది కాదు. గతంలో కూడా మెడికల్, ఇంజినీరింగ్, వంటి కోర్సులకు రాష్ట్రాల స్థాయిలో నిర్వహించిన ప్రవేశ పరీక్షలలోనూ అక్రమాలు, అవకతవకలు, లీకేగీలు చోటుచేసుకున్నాయి. చదువులంటే మెడికల్, ఇంజినీరింగ్, కంప్యూటర్, బిజినెస్ మేనేజ్‌మెంట్, సరికొత్తగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లర్నింగ్ కోర్సులు అన్న భావన బలపడి పోయింది. జేఈఈ, నీట్ పరీక్షలలో మంచి ర్యాంకులు పొందడమే మహా యజ్ఞమైంది. మిగతావన్నీ కొరగానివిగా, అర్భకుల చదువులుగా భావించే అపోహ బలపడ్డాయి. ఇదే అదనుగా కోచింగ్ సెంటర్లు పుట్టుకు వచ్చాయి. కోటళల్లో వ్యాపారాలు సాగుతున్నాయి. ప్రభుత్వాలు విద్యను ఒక వ్యాపార సరుకుగా మార్చేశాయి. ప్రైవేట్ రంగం విజృంభించడానికి ఇలాంటి నీట్ పరీక్షల విధానాలు కూడా ఓ కారణంగా చూడాలి. దీనికితోడు సమాజంలో నిరుద్యోగం, ఉపాధి లేమి అంతకంతకూ పెరుగుతుండడంతో పిల్లల భవిష్యత్తు యెడల అంతులేని అభద్రతాభావం తల్లిదండ్రులను వెంటాడుతోంది. ఈ పరిస్థితులే కార్పొరేట్ విద్యకు, కోట్ల వ్యాపారానికి, కోచింగ్ సెంటర్ల మాఫియా ముఠాలకు కేంద్రాలుగా మారాయి. పిల్లల చదువులు, వారి భవిష్యత్తు పట్ల సమాజంలో ఎంతో ఆసక్తి, ఆందోళన నెలకొన్న నేపథ్యంలో ఒక బలమైన ప్రజా ఉద్యమం ద్వారానే మన దేశ విద్యా వ్యవస్థను మార్చడం సాధ్యమవుతుంది. కొత్తగా తీసుకుని వస్తున్న బిల్లు వల్ల మంచి ఫలితాలు వస్తాయని చెప్పడానికి లేదు. లీకులకు అలవాటు పడ్డవారు ఎలాంటి శిక్షలకైనా తెగిస్తారు. కోర్టుల్లో బెయిల్ పొందడం వంటి వెసలుబాట్లను ఉపయోగించుకుంటారు. అందువల్ల సమగ్ర విద్యావిధానంపై చర్చించి, విద్యారంగాన్ని బలోపేతం చేసే చర్యలకు నడుంబిగించాలి. కనీసం విపక్షాలయినా ఈ బిల్లు సందర్భంలో ప్రమాణాలపై చర్చివుంటే బాగుంటుంది.

# పేపర్ లీక్ నిరోధక బిల్లుపై వాడీవేడీ చర్చ

- రాహుల్ ఈడియట్ పదంపై సభలో గందరగోళం
- తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన అధికార పార్టీ ఎంపిలు
- ఢిల్లీ వీధుల్లో జరిగింది నిరసన కాదు... భావ వ్యక్తీకరణ
- పేపర్ లీక్‌పై బిజెపి ఎంపిల పిల్లలనే అడగండి చెబుతారు
- యాంటీ పేపర్ లీక్ బిల్లుపై చర్చలు రాహుల్ విమర్శలు




**న్యూఢిల్లీ, జూలై 29:** ప్రజా పరీక్షల్లో అక్రమాల నిరోధానికి ఉద్దేశించిన యాంటీ పేపర్ లీక్ బిల్లుపై లోక్‌సభలో బుధవారం వాడీవేడీ చర్చ జరిగింది. ఈ సందర్భంగా విపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు సభలో తీవ్ర దుమారానికి దారితీశాయి. విద్యార్థుల నిరసనలు, ప్రశ్నపత్రాల లీకేగీలు, విద్యా వ్యవస్థ, ఆర్ఎస్ఎస్ పాత్రపై ఆయన చేసిన విమర్శలకు అధికార పక్ష సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఆయన ఉపయోగించిన "ఇడియట్" అనే పదాన్ని బీజేపీ సభ్యులు తీవ్రంగా వ్యతిరేకిస్తూ రికార్డుల నుంచి తొలగించాలని డిమాండ్ చేయగా, స్పీకర్ ఆ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించారు. బిల్లుపై చర్చలో పాల్గొన్న రాహుల్ గాంధీ, నీట్ ప్రశ్నపత్రాల లీక్‌తో విద్యార్థులు తీవ్ర నిరసన కాదని, అది విద్యార్థుల భావ వ్యక్తీకరణ అని పేర్కొన్నారు. శాంతియుతంగా ఆందోళన చేసిన విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం, పెల్లెట్ గన్స్ ప్రయోగించడం ఎందుకని ప్రశ్నించారు. ఈ చర్యలకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా బాధ్యత వహించాలని ఆరోపిస్తూ, ఆదేశాలు ఎవరు ఇచ్చారో వెల్లడించాలని డిమాండ్ చేశారు. విద్యా వ్యవస్థను పూర్తిగా ప్రైవేటీకరణ దిశగా నడిపిస్తున్నారని, ఆర్ఎస్ఎస్ ప్రభావం విశ్వవిద్యాలయాల వరకు విస్తరించిందని రాహుల్ ఆరోపించారు. ధర్మేంద్ర ప్రధాన్ కేవలం ప్రతీక మాత్రమేనని, అసలు సమస్య వ్యవస్థలోనే ఉందని వ్యాఖ్యానించారు. పేపర్ లీక్ వ్యవహారంలో ఏం జరిగిందో తెలుసుకోవాలంటే బీజేపీ నేతలను, వారి పిల్లలను అడిగితే తెలుస్తుందని చేసిన వ్యాఖ్యలు అధికార మధ్యలోనే పలుమార్లు బీజేపీ ఎంపీలు అడ్డుపడగా, కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. హోంమంత్రి అమిత్ షాపై ఆరోపణలు చేయడానికి రాహుల్ వద్ద ఆధారాలేమిటని ప్రశ్నించిన ఆయన, వెంటనే వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల పేరుతో సభలో అన్‌పార్లమెంటరీ వ్యాఖ్యలు చేయడం తగదని మండిపడ్డారు. దీనికి ప్రతిస్పందించిన రాహుల్ గాంధీ, తాను ఎంపీలను వ్యక్తిగతంగా విమర్శించలేదని, బీజేపీ సభ్యులు కావాలనే తన ప్రసంగాన్ని అడ్డుకుంటున్నారని అన్నారు. సభలో కేవలం అధికార పక్ష సభ్యులే మాట్లాడాలనుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు. దీంతో కొంతసేపు సభలో గందరగోళం నెలకొంది. చివరకు స్పీకర్ జోక్యంతో

# హామీల అమలులో కమిటీలదే కీలక పాత్ర

**హైదరాబాద్, జూలై 28:**

పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వ హామీల అమలు కమిటీల పాత్ర చాలా గొప్పదని శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శాసనసభ సమావేశాల సందర్భంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే విదంగా చూడాల్సిన బాధ్యత హామీల కమిటీదని అన్నారు. ఆవిధంగా పనిచేయాలని సూచిస్తున్నాను. నియామాల కమిటీ శాసనసభ సక్రమమైన, సమర్ధవంతమైన ,ప్రజాస్వామ్య బద్ధమైన నిర్వాహణలో అత్యంత కీలకమైన పాత్రను పోషిస్తుందన్నారు. శాసనసభ భవనంలోని స్పీకర్ ఛాంబర్ లో మంగళవారం శాసనసభ ప్రభుత్వ హామీల అమలు కమిటీ, శాసనసభ యొక్క నియమాల కమిటీ , శాసనసభ యొక్క నైతిక విలువల కమిటీల ప్రారంభ సమావేశం జరిగింది. శాసన సభాపతిగడ్డం ప్రసాద్ కుమార్, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, శాసనసభ హామీల అమలు కమిటీ చైర్మన్ పటోళ్ల సంజీవరెడ్డి, సభ్యులు జె. అనిరుధ్ రెడ్డి, జారే ఆదినారాయణలు హాజరయ్యారు. రూల్స్ కమిటీ సమావేశానికి కమిటీ సభ్యులు దానం నాగేందర్, తూడి మెఘారెడ్డి, భూక్యా మురళి నాయక్, హాజరయ్యారు. శాసనసభ నైతిక విలువల కమిటీ చైర్మన్ రేవూరి ప్రకాష్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సభ్యులు జి. మధుసూదన్ రెడ్డి ,కౌన్సిల్ సెక్రటరీ డా. వి నరసింహా చార్యులు, అసెంబ్లీ సెక్రటరీ రేండ్ల తిరుపతి పాల్గొన్నారు. శాసనసభ చట్టాల ద్వారానే కాకుండా ఆ చట్టాలను రూపొందించే సభ్యుల ప్రవర్తన, నిబద్ధత మరియు వ్యవహార శైలి ద్వారా కూడా అంచనా వేయబడుతుందని స్పీకర్ అన్నారు. ప్రజల విశ్వాసాన్ని



పరిరక్షించడం మరియు ప్రజాస్వామ్య వ్యవస్థల పట్ల నమ్మకాన్ని బలోపేతం చేయడం అనే ఉద్యేశ్యంతోనే ప్రపంచ వ్యాప్తంగా పార్లమెంటరీ వ్యవస్థలో నైతిక విలువల కమిటీ అనే వ్యవస్థ అభివృద్ధి చెందింది. రాగద్వేషాలకు అతీతంగా, నిష్పక్షపాతంగా కమిటీలు పనిచేయాలి. శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు మాట్లాడుతూ...శాసనసభలో సభ్యులకు మొదటిగా ఇచ్చేది రూల్స్ బుక్, దానికి అనుగుణంగా స్పీకర్ శాసనసభను నడుపుతారని అన్నారు. గత ప్రభుత్వంలో రూల్స్ బుక్ ను మార్చివేశారు. శాసనసభను సమర్ధవంతంగా నడపడానికి కమిటీ అధ్యక్షులు, సభ్యులు కలిసి నూతన నిబంధనలతో రూల్స్ బుక్ ను రూపొందించాలి. శాసనసభ కమిటీలు ఇతర రాష్ట్రాలలో కూడా స్టడీ టూర్ చేసి ఆయా రాష్ట్రాల శాసనసభలలో అమలవుతున్న నిబంధనలను పరిశీలించాలి, వారి సలహాలు తీసుకోవాలని నా సూచన అని అన్నారు. సభలో నియమాలను పాటించే విదంగా చూడడంతో పాటుగా, సభ హుందాతనాన్ని కాపాడడంలో విలువల కమిటీది కీలక పాత్ర అన్నారు. కమిటీ నిర్ణయాలు పారదర్శకంగా ఉంటూ తెలంగాణ రాష్ట్రం ఒక రోల్ మోడల్ గా ఉండే విదంగా ఎథిక్స్ కమిటీ సూచనలు ఉండాలన్నారు. కమిటీల చైర్మన్లు మాట్లాడుతూ... శాసనసభ మాపై ఉంచిన నమ్మకానికి అనుగుణంగా పనిచేస్తూ సభ గౌరవాన్ని పెంచుతామని



**న్యూఢిల్లీ, జూలై 29:** పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల మధ్య హోర్ముజ్ జలసంధి గుండా ప్రయాణిస్తున్న వాణిజ్య నౌకలపై జరిగిన దాడులను భారత్ తీవ్రంగా ఖండించింది. ఈ దాడుల్లో భారతీయ నావికుడు ఒకరు మృతి చెందగా, పలువురు గాయపడిన ఘటనపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ప్రాంతంలో సైనిక చర్యలను వెంటనే నిలిపివేసి, ఉద్రిక్తతలను తగ్గించాలని పిలుపునిచ్చింది. పశ్చిమాసియా పరిస్థితులపై ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో జరిగిన బహిరంగ చర్చలో ఐరాసలో భారత్ శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీష్ మాట్లాడారు. కొద్దికాలం ప్రశాంతత తర్వాత మళ్లీ హింసాత్మక ఘటనలు చోటుచేసుకోవడం ఆందోళనకరమని పేర్కొన్నారు. హోర్ముజ్ జలసంధిలో ప్రయాణిస్తున్న 'గీఎఫ్ఎస్ గెలాక్సీ', 'ఎంటీ అల్ బహియా', 'ఎంటీ మొంబాసా' నౌకలపై జరిగిన దాడులు భారతీయులపై ప్రత్యక్ష ప్రభావం చూపాయని తెలిపారు. ఈ ఘటనల్లో ఒక భారతీయ నావికుడు మరణించగా, మరొకరు అదృశ్యమైనట్లు, పలువురు గాయపడినట్లు భద్రతా మండలి దృష్టికి తీసుకెళ్లారు. అంతర్జాతీయ జలసంధుల్లో వాణిజ్య నౌకల స్వేచ్ఛాయుత, సురక్షిత రాకపోకలకు ఎలాంటి ఆటంకం కలగకూడదని భారత్ స్పష్టం చేసింది. పౌర నౌకలు, మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేయడం వెంటనే నిలిపివేయాలని కోరింది. ఈ ఘటనపై నిరసనగా న్యూఢిల్లీలోని ఇరాన్ డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్‌కు భారత ప్రభుత్వం సమన్లు జారీ చేసింది. భారతీయ పౌరుడి మరణం, ఇతరులు గాయపడిన ఘటనపై తీవ్ర దౌత్యపరమైన నిరసనను తెలియజేసినట్లు విదేశాంగ వర్గాలు వెల్లడించాయి.



# 'వందేమాతరం' సవరణ బిల్లుకు రాజ్యసభ ఆమోదం

**న్యూఢిల్లీ, జులై 29:** జాతీయ గేయం 'వందేమాతరం' గౌరవాన్ని కాపాడేందుకు ఉద్దేశించిన కీలక బిల్లుకు రాజ్యసభ ఆమోదం తెలిపింది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ ఈ నెల 24వ తేదీన ఎగువసభలో ఈ బిల్లును ప్రవేశపెట్టగా.. నేడు (బుధవారం) సుదీర్ఘ చర్చ అనంతరం సభ ఆమోదముద్ర వేసింది. ఇకపై వందేమాతరాన్ని అవమానించినా, లేదా ఎవరైనా ఆలపిస్తున్న సమయంలో ఉద్దేశపూర్వకంగా ఆటంకం కలిగించినా దాన్ని చట్టప్రకారం తీవ్ర నేరంగా పరిగణించేలా చట్టం చేయనున్నారు. వందేమాతరం బిల్లులో భాగంగా చరిత్రాత్మక 'ది ప్రివెన్షన్ ఆఫ్ ఇన్సల్ట్స్ టు నేషనల్ ఆనర్ యాక్ట్ – 1971' (జాతీయ గౌరవానికి భంగం కలిగించే నిరోధక చట్టం)లో కీలక సవరణలు చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. ప్రస్తుతం భారత జాతీయ గీతమైన 'జనగణమన'కు ఎలాంటి చట్టపరమైన రక్షణలు అమల్లో ఉన్నాయో.. అవే అత్యున్నత రక్షణలను జాతీయ గేయమైన వందేమాతరానికి కూడా వర్తింపజేయడమే ఈ బిల్లు ముఖ్య ఉద్దేశమని కేంద్రం స్పష్టం చేసింది.

# రైతులు-విద్యార్థుల ఉమ్మడి పోరాటానికి కసరత్తు

**న్యూఢిల్లీ, జూలై 29:** రైతులు, విద్యార్థులు, యువతను ఒకే వేదికపైకి తీసుకువచ్చి కేంద్ర ప్రభుత్వంపై ఉమ్మడి పోరాటం చేపట్టేందుకు కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ప్రయత్నాలు ప్రారంభించింది. ఇందుకోసం రైతు సంఘాలతో చర్చలు జరుపుతున్నట్లు పార్టీ ప్రకటించింది. ఈ నేపథ్యంలో సీజేపీ ప్రతినిధి అశుతోష్‌తో పాటు ఇతర విద్యార్థి నేతలు మంగళవారం భారతీయ కిసాన్ యూనియన్ (బీకేయూ) నాయకుడు రాకేశ్ టికాయత్‌తో సమావేశమయ్యారు. రైతులు, విద్యార్థులు, యువతను సమన్వయం చేస్తూ సంయుక్త వేదిక ఏర్పాటు చేసి భవిష్యత్తు కార్యాచరణను రూపొందించే అంశంపై ఈ సమావేశంలో చర్చించినట్లు తెలిసింది. సమావేశం అనంతరం అశుతోష్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా రైతులు, విద్యార్థులు, యువత కలిసి ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించేలా ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని భావిస్తున్నామని తెలిపారు. విద్యార్థులపై నమోదైన కేసులను ఉపసంహరించుకోవాలన్న తమ డిమాండ్‌కు మద్దతు ఇవ్వాలని రాకేశ్ టికాయత్‌ను కోరినట్లు వెల్లడించారు. విద్యార్థుల ఉద్యమాలకు రైతు సంఘాల మద్దతు లభించేలా చర్చలు కొనసాగుతున్నాయని, త్వరలో ఉమ్మడి కార్యాచరణపై నిర్ణయం తీసుకునే అవకాశముందని సీజేపీ వర్గాలు తెలిపాయి.

రాకేశ్ టికాయత్‌తో సీజేపీ నేత అశుతోష్ భేటీ.. ■ సంయుక్త వేదిక ఏర్పాటుపై చర్చ



# మోమిన్ పేట్ పోలీస్ స్టేషన్ ను తనకి చేసిన ఎస్పీ

- పెండింగ్ కేసులను వేగవంతం చేయాలి
- ప్రజలకు నాణ్యమైన పోలీస్ సేవలను అందించాలి
- వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా



**వికారాబాద్, రాజముద్ర న్యూస్:** వార్షిక తనిఖీలలో భాగంగా వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా బుధవారం మోమిన్ పేట్ పోలీస్ స్టేషన్ ను సందర్శించి వార్షిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా వికారాబాద్ డివిజన్ డీఎస్పీ అంజయ్య బొకే అందజేసి జిల్లా ఎస్పీకి ఘన స్వాగతం పలికారు. తదుపరి పోలీసు సిబ్బంది టర్న్ అవుట్ , క్రమశిక్షణ, విధి నిర్వహణలో వారి సన్నద్ధత, యూనిఫాం నిర్వహణ తదితర అంశాలను ఎస్పీ పరిశీలించారు. పోలీసు సిబ్బంది ఎల్లప్పుడూ క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ లోని జనరల్ డైరీ, ఎఫ్ ఐఆర్ రిజిస్టర్, స్టేషన్ హౌస్ రికార్డులు, క్రైమ్ రికార్డులు, పెండింగ్ కేసుల పురోగతి, హిస్టరీ షీటర్లు, రౌడీ షీటర్లు, బైండోవర్ కేసులు, మహిళలు చిన్నారులకు సంబంధించిన కేసుల దర్యాప్తు, పోక్సో కేసుల పురోగతి, ఎన్ డి పి ఎస్ కేసులు, ఆస్తుల నిర్వహణ, మాల్ఖానా, స్టేషన్ పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, సీసీటీఎన్ఎస్ నమోదు, ఈ –సాక్ష్యం అమలు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన కమాండ్ & కంట్రోల్ వ్యవస్థ, సీసీటీవీ కెమెరాల పనితీరు, వికారాబాద్ రక్షణ నేత్రం కార్యక్రమం కింద ఏర్పాటు చేసిన కెమెరాల వినియోగం, గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో నిఘా వ్యవస్థను మరింత పటిష్టంగా నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ గ్రామస్థాయిలో ప్రజలతో నిరంతరం సమన్వయం పెంపొందిస్తూ,వికారాబాద్ సురక్ష మిత్ర కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణ, సైబర్ నేరాలపై అవగాహన, మహిళలు, చిన్నారుల భద్రత, మాదకద్రవ్యాల నిర్మూలన, ట్రాఫిక్ నిబంధనలపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు మరింత చురుకుగా పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలకు సత్వర, పారదర్శక, నాణ్యమైన పోలీసు సేవలు అందించడం ప్రతి పోలీసు అధికారి ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడితో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, వారి సమస్యలను సత్వరమే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేయడంతో పాటు, నేరాల నియంత్రణ, విజిబుల్ పోలీసింగ్, రాత్రి గస్తీ, అనుమానాస్పద వ్యక్తుల తనిఖీలు, సైబర్ నేరాల నివారణ, మహిళల భద్రత, రోడ్డు భద్రత, కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఎస్పీ పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో వికారాబాద్ డీఎస్పీ అంజయ్య, మోమిన్ పేట్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ జి. వెంకట్, మోమిన్ పేట్ ఎస్ ఐ భారత్ భూషణ్, పోలీసు అధికారులు, సిబ్బంది ఇతర శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# అందిన ప్రతి ఎస్ఐఆర్ ఫారంను డిజిటలైజేషన్ చేయాలి



**చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ పామెన భీమ్ భరత్**

**మొయినాబాద్, రాజముద్ర న్యూస్:** హోటల్ రా నుండి అందిన ప్రతి ఎస్ఐఆర్ ఫారంను తప్పనిసరిగా డిజిటలైజేషన్ అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్ అన్నారు. బుధవారం రోజు మొయినాబాద్ మండల, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ బి ఎల్ఎ –2 ల సమీక్ష సమావేశంలో ఎస్ఐఆర్ ఓటర్ల సమగ్ర ప్రత్యేక సవరణ ప్రక్రియ పురోగతిపై కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్, చేవెళ్ళ అసెంబ్లీ కో ఆర్డినేటర్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తో కలిసి చేవెళ్ల నియోజకవర్గం భీమ్ భరత్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు పంపిణీ చేసిన ఎన్యూమరేషన్ ఫారాల పురోగతిని సమీక్షించారు. అందిన ప్రతి ఫారం తప్పనిసరిగా డిజిటలైజేషన్ అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఇంకా ఎన్యూమరేషన్ ఫారాలు అందని అర్హత కలిగిన ఓటర్లను గుర్తించి, వారికి ఫారాలు అందేలా తగిన విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఆగస్టు 3న సర్ ప్రక్రియ ముగియనున్న నేపథ్యంలో ప్రతి గ్రామాన్ని, ప్రతి బూత్ ను క్షుణ్ణంగా పరిశీలించి, 100 శాతం ఓటర్ల జాబితా అప్ డేట్ అయ్యేలా BLO బిఎల్ఓలు, బిఎల్ఏలు, బూత్ స్థాయి నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అదేవిదంగా ఒక వ్యక్తికి ఒకే చోట ఓటు హక్కు ఉండేలా జాబితాను పరిశీలించాలని, పట్టణం లేదా స్వగ్రామంలో ఎక్కడ ఓటు హక్కు కలిగి ఉండాలో అక్కడ మాత్రమే నమోదు ఉండేలా చూడాలని తెలిపారు. అలాగే మరణించిన వారి వివరాలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఓటరు జాబితాను సక్రమంగా సవరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజాస్వామ్యానికి, ప్రజా సంక్షేమానికి ఓటే వజ్రాయుధం అని భీమ్ భరత పేర్కొన్నారు. ప్రతి అర్హత కలిగిన ఓటరు తమ ఓటుహక్కును కాపాడుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, టీపిసిసి అధికార ప్రతినిధి గౌరి సతీష్, మొయినాబాద్ మండలం అధ్యక్షులు సత్య నారాయణ, మున్సిపల్ అధ్యక్షులు విక్రమ్ రెడ్డి, మాజీ అధ్యక్షులు మానయ్య, మొయినాబాద్ మున్సిపల్ చైర్మన్ సోనియా దర్శన్, స్థానిక కౌన్సిలర్ లు, సర్పంచ్ లు, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు మొయినాబాద్ మండల, మున్సిపల్ బిఎల్ఎ లు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మున్నేరు చెక్‌డ్యామ్ కూల్చివేతపై బీఆర్ఎస్ ఆగ్రహం

**అభివృద్ధిని కూల్చి..**
**ప్రజల భవిష్యత్తుతో కాంగ్రెస్ ఆట**



**ఖమ్మం రాజముద్ర న్యూస్:** ఖమ్మం, ఖమ్మం నగర తాగునీటి భద్రతకు కీలకంగా నిలిచిన మున్నేరు చెక్ డ్యామ్ ను కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చివేయడం ప్రజా ప్రయోజనాలపై చేసిన దాడేనని బీఆర్ఎస్ నేతలు తీవ్రంగా మండిపడ్డారు. రాజకీయ కక్షసాధింపుతో ప్రజోపయోగ నిర్మాణాలను ధ్వంసం చేస్తూ ప్రభుత్వం విధ్వంసకర పాలన సాగిస్తోందని ఆరోపించారు. ఈ నిర్ణయంతో భవిష్యత్తులో ఖమ్మం నగరం తీవ్ర తాగునీటి సంక్షోభాన్ని ఎదుర్కొనే ప్రమాదం ఉందని హెచ్చరించారు. బుధవారం ఖమ్మం నగరంలోని ప్రకాశ్ నగర్ వద్ద చెక్ డ్యామ్ కూల్చివేసిన ప్రాంతాన్ని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సందర్శించి ఆందోళన నిర్వహించారు. గులాబీ కండువాలు ధరించి, పార్టీ జెండాలు చేతపట్టి రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం మాట్లాడుతూ, కేసీఆర్ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనుల ఆనవాళ్లను చెరిపివేయడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని విమర్శించారు. జిల్లాకు చెందిన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అభివృద్ధిని కాపాడాల్సింది పోయి విధ్వంసానికి పాల్పడ్డారని ఆరోపించారు.మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చొరవతో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సుమారు రూ.8 కోట్ల వ్యయంతో ప్రకాశ్ నగర్ వద్ద మున్నేరు వాగుపై 200 మీటర్ల పొడవు, 3 మీటర్ల ఎత్తుతో చెక్ డ్యామ్ నిర్మించారని గుర్తు చేశారు. దీని వల్ల భూగర్భ జలమట్టం పెరిగి ఖమ్మం నగరంలో తాగునీటి లభ్యత మెరుగుపడిందని పేర్కొన్నారు. ఎలాంటి ప్రత్యామ్నాయ కార్యాచరణ లేకుండానే రాజకీయ కక్షసాధింపుతో చెక్ డ్యామ్ ను కూల్చివేశారని ఆరోపించారు. దీని ప్రభావంతో భవిష్యత్తులో నీటి నిల్వలు తగ్గి నగరం తీవ్ర తాగునీటి సమస్యను ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని, దీనికి కాంగ్రెస్ ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.మున్నేరుకు ఇరువైపులా సుమారు రూ.525 కోట్లతో 17 కిలోమీటర్ల మేర రిటైనింగ్ వాల్ నిర్మాణాన్ని గత ప్రభుత్వం ప్రారంభించిందని, ప్రస్తుతం ఆ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ నిర్మాణం పూర్తయితే వరదల నుంచి నగరానికి మెరుగైన రక్షణ లభిస్తుందని పేర్కొన్నారు. అయినప్పటికీ చెక్ డ్యామ్ వల్లే వరదలు వస్తున్నాయంటూ తప్పుడు ప్రచారం చేసి కూల్చివేశారని విమర్శించారు. ప్రకాశ్ నగర్ చెక్ డ్యామ్ నిర్మాణానికి ముందు ఇరిగేషన్ శాఖ అధికారులు సమగ్ర సర్వే నిర్వహించి డీపీఆర్ ల ఆధారంగా నిర్మాణం చేపట్టారని, ఇప్పుడు అదే యంత్రాంగంతో విరుద్ధ నివేదికలు తయారు చేయించి కూల్చివేతకు ప్రభుత్వం మార్గం సుగమం చేసిందని ఆరోపించారు. 2023 వరదలను సాకుగా చూపుతూ శాస్త్రీయ ఆధారాలు వెల్లడించకుండానే తొలగించారని మండిపడ్డారు.ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో నీటి నిల్వలను పెంచడం, చెరువులు, వాగులు, చెక్ డ్యామ్ లను సంరక్షించడం వంటి చర్యల్లో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. ఇప్పటికైనా రాజకీయ కక్షసాధింపును విడనాడి ఖమ్మం నగరానికి సమగ్ర తాగునీటి కార్యాచరణ ప్రణాళిక ప్రకటించాలని, మున్నేరు వాగులో నీటి నిల్వ సామర్థ్యాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే ప్రజలతో కలిసి ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు గుండాల కృష్ణ, బచ్చు విజయ్ కుమార్, పగడాల నాగరాజు, బత్తుల మురళీప్రసాద్, ఖమర్, పాలడుగు పాపారావు, మాటేటి నాగేశ్వరరావు, తోట రామారావు, తాజుద్దీన్, మెంతుల శ్రీశైలం, ఎర్రా అప్పారావు, మాటేటి కిరణ్, కొప్పెర నర్సింహారావు, ముక్కాల రాజేశ్, రఘు, రవి తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలు.. ప్రజలుఅప్రమత్తంగా ఉండాలి

**ఎస్సై మురళి**

**రామారెడ్డి, రాజముద్ర న్యూస్:** శిథిలావస్థలో ఉన్న ఇళ్ల నుండి దూరంగా ఉండాలని రామారెడ్డి ఎస్ఐ మురళి భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ మురళి కోరారు. అత్యవసర పరిస్థితులు ఏర్పడితే ఇళ్లలోనే సురక్షితంగా ఉండండి, విద్యుత్ తీగలు స్తంభాలు లేదా ట్రాన్స్ఫర్ ల సమీపంలోకి వెళ్ళవద్దు, పొంగి పొర్లుతున్న వాగులు చెరువులు కుంటలు దాటడానికి ప్రయత్నించవద్దు అత్యవసర అయితే తప్ప బయటకు రావద్దు, ప్రమాదకరమైన మార్గాలను నివారించండి, చిన్నపిల్లలు వృద్ధుల ఆరోగ్య విషయంలో తన జాగ్రత్తలు తీసుకోండి జాగ్రత్తగా ఉండండి, మీ ప్రాణాలను రక్షించుకోవాలని ఎస్ఐ మురళి తెలిపారు.



## మా విలేజ్ రెస్టారెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**శంకర్ పల్లి, రాజముద్ర న్యూస్:** శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని హైదరాబాద్ రోడ్డులో బుధవారం రోజు మా విలేజ్ భోజనం రెస్టారెంట్ ను ప్రారంభించిన మాజీ హోం హోం మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి. ఈ రెస్టారెంట్ నిర్వాహకులు సూర్యా పత్రిక రిపోర్టర్ రాజశేఖర్, మిరియాల అక్షయ్ ను ఆమె అభినందిస్తూ, స్వయం కృషితో ఎదగాలని, మంచి నాణ్యత పాటించి వ్యాపారంలో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు గండిచేర్ల గోవర్ధన్ రెడ్డి, మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షులు బద్దం శశిధర్ రెడ్డి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు వాసుదేవ్ కన్నా, మాజీ కౌన్సిలర్ శ్రీనాథ్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 12వ వార్డులో డ్రైనేజ్ కాలువ పనులు ప్రారంభం...

**కౌన్సిలర్ దండు రాజేశ్వర్ తో కలిసి ప్రారంభించిన చైర్మన్ ప్రవీణ్ కుమార్**



**శంకర్ పల్లి, రాజముద్ర న్యూస్:** మున్సిపల్ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని శంకర్ పల్లి మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్ అన్నారు. బుధవారం రోజు మున్సిపల్ పరిధిలో చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య సహకారంతో మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్, కౌన్సిలర్ దండు రాజేశ్వర్ తో కలిసి12వ వార్డులో రూ.5.8 లక్షల నిధులతో నిర్మిస్తున్న భూగర్భ మురుగు నీటి కాలువ పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శ్వేత పాండు రంగారెడ్డి, కౌన్సిలర్లు అశోక్, ప్రశాంత్, గిరిజ శేకర్, నాయకులు పార్శి బాలకృష్ణ , తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి నోచుకోని కోటపల్లి ప్రాజెక్టు అలుగు

- పట్టించుకోని అధికారులు పేరుకే శిలాఫలకం
- కెవిపిఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు నవీన్ కుమార్





**వికారాబాద్, రాజముద్ర న్యూస్ :** వికారాబాద్ జిల్లా ధారూర్ మండల పరిధిలోని కోటపల్లి ప్రాజెక్టు అలుగు అభివృద్ధికి నోచుకోక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కెవిపిఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాయల్ నవీన్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాగసముందర్ నుండి వికారాబాద్, కోటపల్లి తాండూర్ ప్రాంతాలను అనుసంధానించే ఈ కీలక రహదారి అధ్వాన్నంగా మారడంతో నిత్యం వాహనదారులు, గ్రామస్తులు నానా అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. స్వల్పంగా వర్షం కురిసినా రహదారి మొత్తం బురదమయంగా మారి ప్రయాణం ప్రమాదకరంగా మారుతోంది. ద్విచక్ర వాహనదారులు తరచూ జారిపడుతుండగా అత్యవసర సేవలకు కూడా ఆటంకం కలుగుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.ఈ ప్రాంతంలో అభివృద్ధి పనులకు శిలాఫలకం ఏర్పాటు చేసినప్పటికీ, పనులు మాత్రం ముందుకు సాగకపోవడంతో అది పేరుకే పరిమితమైందని విమర్శించారు. ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్పందించి కోటపల్లి ప్రాజెక్టు అలుగు వద్ద రహదారిని అభివృద్ధి చేసి ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.

## పెంకుటిల్లు నుంచి కుటుంబాన్ని పునరావాస కేంద్రానికి తరలింపు



**రాజముద్ర న్యూస్, తాండూర్:** మండలంలోని నీలాయపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని వడ్డెర కాలనీలో అధిక వర్షాల నేపథ్యంలో ప్రమాదకర స్థితిలో ఉన్న ఓ కుటుంబాన్ని అధికారులు సురక్షిత ప్రాంతానికి తరలించారు. బుధవారం పోలీసు అధికారుల సమాచారం మేరకు మాదారం ఎస్సై బి.సౌజన్య, నీలాయపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ పోలవేణి తిరుపతి, పోలీసు సిబ్బంది వడ్డెర కాలనీలోని కన్నవేని తిరుపతి పెంకుటిల్లు కూలిపోయే ప్రమాదం ఉందని గుర్తించి, కుటుంబ సభ్యులను వెంటనే ఇంటిని ఖాళీ చేయించి పునరావాస కేంద్రానికి తరలించారు. ఈ సహాయక చర్యల్లో పోలీసు సిబ్బంది లచ్చు పటేల్‌తో పాటు స్థానిక ప్రజలు పాల్గొని కుటుంబాన్ని సురక్షిత ప్రాంతానికి తరలించడంలో సహకరించారు.

# కృష్ణ మందిరంలో ఘనంగా గురు పౌర్ణమి సంబరాలు



**రామారెడ్డి, రాజముద్ర న్యూస్:** కామారెడ్డి జిల్లా కేంద్రంలో అశోక్ నగర్ కృష్ణ మందిరంలో గురు పౌర్ణమి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు శ్రీకృష్ణ మందిరంలో పూజలు నిర్వహించే దీదీ లకు బాబాలకు శాలువాలతో ఘనంగా సత్కరించారు వెంకటేశా బుధవారం తెల్లవారుజామున నుంచే కృష్ణ మందిరం కు పెద్ద ఎత్తున భక్తులు తరలివచారు, మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు , సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు కార్యక్రమాలను సజావుగా జరగడానికి పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు గురు పౌర్ణమి సందర్భంగా గురువులను గౌరవించాలని ఉద్దేశంతో పలువురి సన్మానించారు ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ మందిర్ పీఠాధిపతి గాంధారిక మా చాలే బాబా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ కార్యదర్శి రాంచంద్రరావు, నిర్వాణ కమిటీ అధ్యక్షుడు శివాజీ రావు, సలహాదారులు పడిగెలరాజేశ్వరరావు, అహరాలే సుధాకర్ రావు, గంగాధర్ రావు, శ్యామ్ రావు, సుధాకర్ రావు, అశోక్ నగర్ ఆర్య క్షత్రియ సంఘం అధ్యక్షుడు కిషన్ రావు మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**రాజముద్ర న్యూస్, తిర్యాణి:** భారీ వర్షాల నేపథ్యంలో మండలంలోని ఎదులపాడ్ గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గ్రామ సర్పంచ్ మడావి పార్వతి అంబరావు అన్నారు. లోతట్టు ప్రాంతాలు, వాగులు, అడవి ప్రాంతాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ వెళ్లవద్దని గ్రామస్తులకు సూచించారు. బుధవారం గ్రామంలోని పలు ప్రాంతాలను సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా చిక్రం సూరు ఇంటి వద్ద వరద నీరు చేరి మూడు కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. వరద నీరు ఇళ్లలోకి చేరడంతో ఆయా కుటుంబాలు భయాందోళనకు గురవుతున్నాయని పేర్కొన్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు సంబంధిత మండల అధికారులు వెంటనే స్పందించి, వర్షపు నీరు నిల్వ కాకుండా నూతన కల్వర్టు నిర్మించాలని కోరారు. ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణ కోసం అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

# గుంతలమయమైన ప్రధాన రహదారి

**రాజముద్ర న్యూస్, కాగజ్నగర్:** కౌటాల మండలం ముత్తంపేట్ గ్రామంలోని న్యూ కాలనీ వార్డు నం.1 ప్రధాన రహదారి పూర్తిగా గుంతలమయంగా మారడంతో గ్రామస్తులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలతో రహదారి మరింత దెబ్బతిని ప్రయాణానికి ప్రమాదకరంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రహదారి సమస్యను గ్రామ సర్పంచ్, వార్డు సభ్యుడు, సంబంధిత అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దీంతో ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఈ రహదారిపై ప్రతిరోజూ విద్యార్థులు, మహిళలు, రైతులు ప్రయాణిస్తున్నారని, గుంతల కారణంగా తరచూ ప్రమాదాలు జరిగే పరిస్థితి నెలకొందని తెలిపారు. అత్యవసర సమయంలో అంబులెన్స్ కూడా రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ప్రధాన రహదారికి మరమ్మతులు చేపట్టి శాశ్వత పరిష్కారం కల్పించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

# గడువులోగా ఎస్ఐఆర్ పూర్తి చేయాలి




**రాజముద్ర న్యూస్, కెరమెరి:** ఎస్ఐఆర్ ప్రక్రియను ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా వంద శాతం పూర్తి చేయాలని కాంగ్రెస్ పార్టీ కేరమెరి మండల అధ్యక్షుడు సుజాయత్ ఖాన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బూత్ నంబర్లు 116, 117, 118, 119తో పాటు కేస్లగూడ గ్రామంలోని బూత్ నంబర్ 120ను సందర్శించారు. ఈ సందర్భంగా సంబంధిత బీఎల్ఓలు, కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏలతో మాట్లాడి బూత్‌ల వారీగా జరుగుతున్న నమోదు ప్రక్రియపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అక్కడికి వచ్చిన పలువురు ఓటర్ల దరఖాస్తులను స్వయంగా పూరించి అందజేశారు. అవసరమైన వారికి దరఖాస్తు ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ, ఎలాంటి సందేహాలు ఉన్నా బీఎల్ఓలు, బీఎల్ఏలను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాజిద్ దేశముఖ్, మహమ్మద్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పవన్, తహశీల్దార్ కార్యాలయ ఆపరేటర్ రాజు, బీఎల్ఓలు అనసూయ, అనిత, స్రవంతి, గుణసుందరి, విశ్వాస్, షేక్ అలీం, గణేష్, బీఎల్ఏలు గంటేవాడ్ మురళి రాథోడ్, సుదర్శన్, అయూబ్ ఖాన్, పొర్ల వెంకటేష్, సీనియర్ నాయకుడు సిడాం జగన్నాథ్, దండుగుల వెంకటి తదితరులు పాల్గొన్నారు.

# ప్రదాధనంతో కొనుగోలు చేసిన ప్రతి వనరు ప్రజా సంక్షేమం కోసమే...

**ప్రొద్దుటూరు గ్రామ సర్పంచ్ బండ లక్ష్మీ నరసింహ**



**శంకర్ పల్లి, రాజముద్ర న్యూస్:** గ్రామ అభివృద్ధికి, గ్రామ పారిశుధ్యానికి మరింత ప్రాధాన్యతనిస్తూ, గ్రామ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు గ్రామ పంచాయతీ నిరంతరం కృషి చేస్తుందని ప్రొద్దుటూరు గ్రామ సర్పంచ్ బండ లక్ష్మీ నరసింహ అన్నారు. బుధవారం రోజు శంకర్ పల్లి మండలంలోని పొద్దుటూరు గ్రామంలో గ్రామ పంచాయతీకి కొనుగోలు చేసిన నూతన ట్రాక్టర్ ను గ్రామ సర్పంచ్ బండ లక్ష్మి నర్సింహ గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు. గ్రామంలో పారిశుధ్య నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టడంతో పాటు చెత్త సేకరణ, గ్రామ పరిశుభ్రత పనులను వేగవంతం చేయడం కోసమే ఈ ట్రాక్టర్ ను కొనుగోలు చేసి ప్రారంభించడం జరిగిందని సర్పంచ్ తెలిపారు. ప్రజాధనంతో కొనుగోలు చేసిన ప్రతి వనరు ప్రజల సంక్షేమానికే వినియోగించబడుతుందని, పరిశుభ్రమైన గ్రామ నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొల్లారం వెంకట్ రెడ్డి, ఉప సర్పంచ్ కవేలి గోవర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ కె శ్రీనివాస్, మాజీ మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఏనుగు నారసింహ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ సురకంటి మల్లారెడ్డి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, స్థానికులు పాల్గొన్నారు. గ్రామాభివృద్ధి, పారిశుధ్యానికి మరింత ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు గ్రామ పంచాయతీ నిరంతరం కృషి చేస్తుందని సర్పంచ్ బండ లక్ష్మి నర్సింహ తెలిపారు.

# రేపటి తరాల కోసం...యువ నాయకుడు ముందడుగు...



- విద్యా వ్యవస్థ మెరుగు పడాలని తన వంతు చేయూత...
- మోకిల తండా యువనేత బాబు నాయక్ నిస్వార్థ సేవా

**శంకర్ పల్లి, రాజముద్ర న్యూస్:** విద్యా వ్యవస్థ ఎంత బాగా మెరుగుపడితే, విద్యార్థుల ప్రతిభను అంతా వెలికి తీయొచ్చని మోకిల తాండ యువనేత బాబు నాయక్ అన్నారు. మంగళవారం రోజు ఆయన శంకర్ పల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలను సందర్శించడం జరిగింది. పాఠశాల రక్షణ, భద్రత కోసం తన సొంత ఖర్చులతో పాఠశాల ప్రధాన ద్వారానికి నూతన గేట్ ను అందించడం జరిగింది. పాఠశాల పరిసరాలు శుభ్రంగా లేకపోవడం గమనించి, ఖర్చుకు వెనకాడకుండా ప్రాంగణమంతా వెంటనే శుభ్రం చేయించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అలాగే పాఠశాల ప్రధాన ద్వారం ముందు మురుగు కాలువ అధ్వానంగా ఉండడంతో, విద్యార్థినీల ఆరోగ్య ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని, ఆ డ్రైనేజీని కూడా వెంటనే శుభ్రం చేయిస్తానని హామీ ఇచ్చిన బాబు నాయక్. విద్యార్థులకు చదువుతో పాటు, పరిశుభ్రమైన పచ్చని వాతావరణం కూడా ఎంతో అవసరమని బాబు నాయక్ అన్నారు. ఈ ఒక్క పాఠశాలనే కాదు ... ఇంతకు ముందు కూడా బాబు నాయక్ తమ సొంత గ్రామమైన మోకిల తండా ప్రభుత్వ పాఠశాలలో పలు మార్లు విద్యార్థులకు ఉపయోగపడే స్టేషనరీ సామాగ్రి, పాఠశాల యూనిఫాంలు, పాఠశాలకు అవసరమైన వస్తువులను తన సొంత ఖర్చులతో సమకూర్చడం జరిగింది. గ్రామ యువకులకు క్రీడారంగం పై ఉన్న ఆసక్తి గమనించి క్రికెట్ కిట్లను అందించిన సందర్భాలు కూడా ఉన్నాయి.సొంత ప్రయోజనం దిశగా ఆలోచించకుండా... రేపటి తరాల భవిష్యత్తు కోసం ఆలోచించడం బాబు నాయక్ యొక్క నిస్వార్థ సేవకు నిదర్శనం అని చెప్పవచ్చు.

# అపరమేధావి డా. గుగ్గిళ్ళ దివ్యమూర్తికి గురుజ్యోతి నేషనల్ అవార్డు

- 1500 మోటివేషన్ స్పీచ్‌లకు గుర్తింపు
- అనంతగిరి MRO చేతుల మీదుగా అవార్డు అందుకోలు



**ఖమ్మం రాజముద్ర న్యూస్:** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం కొత్తకొత్తూరు గ్రామానికి చెందిన అపరమేధావి డా. గుగ్గిళ్ళ దివ్యమూర్తి కి మరో జాతీయ గుర్తింపు లభించింది. విశాఖపట్నంకు చెందిన గ్లోబల్ ఫౌండేషన్ వారు దివ్యమూర్తి ప్రతిభను గుర్తించి, ఇప్పటివరకు 1500 మోటివేషన్ స్పీచ్‌లు ఇచ్చిన సేవలకు గాను "గురు జ్యోతి నేషనల్ అవార్డు" ప్రకటించారు. ఈ అవార్డును గురువారం నాడు సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల ఎం ఆర్ ఓ పోలె కమలాకర్ చేతుల మీదుగా అనంతగిరి ఎం ఆర్ ఓ కార్యాలయంలో దివ్యమూర్తి అందుకున్నారు. అనంతరం ఎం ఆర్ ఓ పోలె కమలాకర్ మరియు రెవెన్యూ సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా డా. గుగ్గిళ్ళ దివ్యమూర్తి మాట్లాడుతూ "ఈ అవార్డు రావడం, సన్మానం జరగడం ఎంతో సంతోషంగా ఉంది. ఇప్పటివరకు నాకు 79 అవార్డులు వచ్చాయి, 143 వేదికల మీద సన్మానం జరిగింది" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎం ఆర్ ఓ శ్రీధర్, అపరమేధావి అభిమానుల సంఘం అనంతగిరి మండల అధ్యక్షులు మద్దెల నాగేంద్రబాబు, ఆర్ ఐ వెంకట నగేష్, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీప్రసాద్, గణేష్, అనంతగిరి జిపిఓ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఉద్యానవనతోటలను పెంచుకోవాలి

- అధిక లాభాలు పొందాలి
- ఏ ఈ ఓ రాకేష్




**రామారెడ్డి, రాజముద్ర న్యూస్:** రామారెడ్డి మండలం పలు గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి ఇస్సన్నపల్లి గ్రామ పంచాయితీ వద్ద ఏర్పాటు చేసిన గ్రామ సభలో పాల్గొని రైతులు పండ్ల తోటలను పెంచి అధిక లాభాలను పొందాలని ఏఈఓ రాకేష్ తెలిపారు ఫాం పాండు తవ్వుకోవడానికి ముందుకు రావాలని రాకేష్ అవగాహన కల్పించడం జరిగింది.ఫాం పాండు వలన ఉపయోగాలు నీటిని నిల్వ చేసి అవసరమైనప్పుడు పంటలకుఉపయోగించుకోవచ్చు. వర్షాభావ సమయంలో ఒకటి లేదా రెండు తడులు ఇచ్చి పంటను కాపాడవచ్చు. భూగర్భ జలాల పెరుగుదలకు దోహదపడుతుంది. నీరు భూమిలోకి ఇంకి బోర్లు, బావుల్లో నీటి మట్టం పెరగడానికి సహాయపడుతుంది.నువ్వులు, కూరగాయలు, పండ్ల తోటలు వంటి ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయడానికి ఉపయోగపడుతుంది.చేపల పెంపకం – ఫారం పాండ్ లో చేపల పెంపకం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చు.అదేవిదంగా పశువుల తాగునీటి అవసరాలను తీర్చవచ్చు.మట్టి సంరక్షణ – వర్షపు నీటి ప్రవాహం తగ్గి మట్టి కోత నివారించబడుతుంది.ప్రస్తుత వాతావరణ మార్పులకు అనుకూలంగా ఉంటుంది ఎల్–నినో వంటి పరిస్థితుల్లో నీటి కొరతను ఎదుర్కొనేందుకు ఉపయోగపడుతుంది.అనంతరం రైతు బాలయ్య సాగు చేస్తున్న నిమ్మ తోటను పరిశీలించడం జరిగింది. రైతులు వరి పంట సాగును గతగ్గించి ఉద్యాన పంటలు, ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలని సూచించడం జరిగింది. కార్యక్రమంలో సర్పంచ్ లచ్చయ్య , ఉపసర్పంచ్ రమేష్, జిపిఓ స్వామి, పంచాయతీ కార్యదర్శి సత్యవతి, ఎఫ్ ఎ భూమయ్య,వార్డు సభ్యులు శ్రీనివాస్, నవీన్, రైతులు బాలయ్య , లక్ష్మారెడ్డి, శంకర్, భైరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ సిబ్బందికి రెయినోక్కోట్లు పంపిణీ

**రాజముద్ర న్యూస్, జైనూర్:** మండలంలోని పవర్గూడ గ్రామపంచాయతీ సిబ్బందికి సర్పంచ్ తొడసం రాజేందర్ వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని బుధవారం రెయినోక్కోట్లు పంపిణీ చేశారు. గ్రామంలో పారిశుధ్యంతో పాటు ఇతర అత్యవసర సేవలను అందించే సిబ్బంది విధులు సజావుగా నిర్వహించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వర్షాకాలంలో గ్రామపంచాయతీ సిబ్బంది ప్రతికూల వాతావరణంలోనూ ప్రజలకు సేవలందిస్తున్నారని కొనియాడారు. వారి విధుల నిర్వహణలో ఇబ్బందులు ఎదురుకాకుండా రెయినోక్కోట్లు అందజేసినట్లు చెప్పారు. గ్రామ ప్రజలకు మెరుగైన పారిశుధ్య, మౌలిక సేవలు అందించడంలో గ్రామపంచాయతీ సిబ్బంది కీలకపాత్ర పోషిస్తున్నారని వారి సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## దులీప్ ట్రోఫీ: వైభవ్ సూర్యవంశీకి వైస్ కెప్టెన్సీ

- దులీప్ ట్రోఫీ 2026 కోసం ఈస్ట్ జోన్ జట్టును ప్రకటించిన సెలక్టర్లు
- కెప్టెన్ గా ఇషాన్ కిషన్
- సీనియర్ పేసర్ మహమ్మద్ షమీ తిరిగి జట్టులోకి పునరాగమనం
- అనుభవం, యువత కలయికతో పటిష్టంగా కనిపిస్తున్న జట్టు

**స్పోర్ట్స్ డెస్క్ :**

దేశవాళీ ప్రతిష్ఠాత్మక టోర్నీ దులీప్ ట్రోఫీ 2026 కోసం ఈస్ట్ జోన్ తమ 15 మంది సభ్యులతో కూడిన జట్టును బుధవారం ప్రకటించింది. భారత వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్‌కు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించగా, 15 ఏళ్ల యువ బ్యాటింగ్ సంచలనం వైభవ్ సూర్యవంశీకి వైస్ కెప్టెన్ పదవిని కట్టబెట్టడం విశేషం. ఈ టోర్నమెంట్ ఆగస్టు 23న బెంగళూరులో ప్రారంభం కానుంది. ఇటీవల జింబాబ్వేతో జరిగిన సిరీస్‌లో ఇషాన్ కిషన్ అద్భుత ఫామ్‌లో కనిపించాడు. అతడి దూకుడైన ఆటతీరు, నాయకత్వ అనుభవాన్ని పరిగణనలోకి తీసుకుని సెలక్టర్లు ఈ కీలక బాధ్యతను అప్పగించారు. మరోవైపు, అందరి దృష్టి ఇప్పుడు 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీపైనే ఉంది. బీహార్ నుంచి భారత జాతీయ జట్టులో స్థానం సంపాదించిన వైభవ్, ఇటీవల అంతర్జాతీయ స్థాయిలో రాణించిన సంగతి తెలిసిందే. తన నిలకడైన ప్రదర్శనతో ఆకట్టుకున్న అతడికి, ఇంత చిన్న వయసులోనే దేశవాళీ క్రికెట్లో వైస్ కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించడం గమనార్హం.

ఈ జట్టులో అనుభవానికి, యువతకు సమాన ప్రాధాన్యతనిచ్చారు. సీనియర్ పేసర్ మహమ్మద్ షమీ దేశవాళీ క్రికెట్‌లోకి పునరాగమనం చేయడం బౌలింగ్ విభాగాన్ని బలోపేతం చేయనుంది. అతడికి ముఖేష్ కుమార్ తోడుగా ఉండనున్నాడు. అభిమన్యు ఈశ్వరన్, షాబాజ్ అహ్మద్, అనుకుల్ రాయ్ వంటి ఆల్‌రౌండర్లతో జట్టు సమతూకంగా, పటిష్ఠంగా కనిపిస్తోంది.

ఈస్ట్ జోన్ జట్టు: ఇషాన్ కిషన్ (కెప్టెన్), వైభవ్ సూర్యవంశీ (వైస్ కెప్టెన్), అభిమన్యు ఈశ్వరన్, సుదీప్ కుమార్ ఘరామి, షాబాజ్ అహ్మద్, సూరజ్ సింధు జైస్వాల్, మహమ్మద్ షమీ, ముఖేష్‌కుమార్, కుమార్ కుషాగ్రా, శిఖర్ మోహన్, అనుకుల్ రాయ్, విరాట్ సింగ్, సుభాన్షు సేనాపతి, దేనిష్ దాస్, అభిజిత్ సర్కార్.

స్టాండ్ బై: ఆయుష్ లోహరుక, శ్రీదామ్ పాల్, సంబిత్ ఎస్. బరల్, శరణ్‌దీప్ సింగ్, స్వస్తిక్ సమల్.



## శ్రీలంక సిరీస్‌కు ముందు టీమిండియాలో మార్పులు.. ఇద్దరు కోచ్‌లు ఔట్

- శ్రీలంక సిరీస్‌కు ముందు మారిన టీమిండియా కోచింగ్ సిబ్బంది
- అసిస్టెంట్ కోచ్ టెన్ డెస్కాటే, ఫీల్డింగ్ కోచ్ దిలీప్‌ల కాంట్రాక్టులు పూర్తి
- ఇవి రాజీనామాలు కావని స్పష్టం చేసిన బీసీసీఐ కార్యదర్శి

**స్పోర్ట్స్ డెస్క్ :**

శ్రీలంకతో జరగనున్న కీలక టెస్టు సిరీస్‌కు ముందు భారత క్రికెట్ జట్టు సహాయక సిబ్బందిలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ డెస్కాటే, ఫీల్డింగ్ కోచ్ టి. దిలీప్‌ల కాంట్రాక్టులను పొడిగించకూడదని భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) నిర్ణయించింది. వీరిద్దరి నిష్క్రమణతో టీమిండియా నూతన ఫీల్డింగ్ కోచ్‌తో శ్రీలంక పర్యటనకు వెళ్లనుంది.

ఈ పరిణామాలపై బీసీసీఐ కార్యదర్శి దేవాజిత్ సైకియా స్పందిస్తూ, టెన్ డెస్కాటే, దిలీప్‌ల కాంట్రాక్టు గడువు జూన్‌తోనే ముగిసిందని తెలిపారు. వారిని తొలగించారని లేదా వారు రాజీనామా చేశారని వస్తున్న వార్తల్లో వాస్తవం లేదని, కేవలం ఒప్పంద గడువు ముగియడం వల్లే వారు తప్పుకున్నారని స్పష్టం చేశారు. కొత్త ఫీల్డింగ్ కోచ్ పదవి కోసం ఇద్దరు, ముగ్గురి పేర్లను పరిశీలిస్తున్నామని, ఒకటి రెండు రోజుల్లో తుది నిర్ణయం తీసుకుంటామని ఆయన వివరించారు.

గౌతమ్ గంభీర్ ప్రధాన కోచ్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం టెన్ డెస్కాటే జట్టుతో కలిశాడు. భారత్ విజేతగా నిలిచిన టీ20 ప్రపంచకప్‌తో పాటు ఛాంపియన్స్ ట్రోఫీ వంటి టోర్నీలలో అతడు జట్టుకు సేవలందించాడు. ప్రస్తుతం డెస్కాటే ఐపీఎల్ ఫ్రాంచైజీ కోల్‌కతా నైట్ రైడర్స్‌లో కీలక బాధ్యతలు చేపట్టనున్నాడు. మరోవైపు, రాహుల్ ద్రవిడ్ హయాం నుంచి జట్టుతో కొనసాగుతున్న ఫీల్డింగ్ కోచ్ దిలీప్‌ను, ఇటీవల జట్టు ఫీల్డింగ్ ప్రమాణాలు ఆశించిన స్థాయిలో లేవన్న సమీక్షల నేపథ్యంలో పక్కనపెట్టినట్లు తెలుస్తోంది.

కొత్త ఫీల్డింగ్ కోచ్ రేసులో మాజీ ఫస్ట్‌క్లాస్ క్రికెటర్ శుభదీప్ ఘోష్ పేరు బలంగా వినిపిస్తోంది. అతడికి భారత మహిళల జట్టు, ఇండియాఏ, అండర్19 జట్లతో పాటు జాతీయ క్రికెట్ అకాడమీలో పని చేసిన అపార అనుభవం ఉంది. ఆగస్టు 15 నుంచి శ్రీలంకలోని గాలే వేదికగా ప్రారంభం కానున్న టెస్టు సిరీస్, ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ పాయింట్ల పరంగా భారత జట్టుకు అత్యంత కీలకం.

# ఐపీఎల్‌లో అత్యంత విలువైన టీమ్ ఇదే!

- ఐపీఎల్ విలువ రూ.1.97 లక్షల కోట్లు
- ఆర్సీబీ బ్రాండ్ విలువ రూ.2,987 కోట్లు
- సీఎస్‌కే నాలుగో స్థానానికి పరిమితం
- ఆర్సీబీ, రాజస్థాన్‌కు కొత్త యాజమాన్యాలు
- ఎస్ఆర్‌హెచ్ ఐదు, ఆర్ఆర్ ఆరో స్థానం
- డిజిటల్ వృద్ధితో ఐపీఎల్‌కు మరింత బలం



**స్పోర్ట్స్ డెస్క్ :**

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ప్రపంచంలోనే అత్యంత విలువైన క్రీడా లీగ్‌లలో ఒకటిగా మరింత బలపడింది. హౌలిహాన్ లోకే విడుదల చేసిన 2026 ఐపీఎల్ బ్రాండ్ వాల్యుయేషన్ స్టడీ ప్రకారం లీగ్ మొత్తం వ్యాపార విలువ రూ.1,97,024.68 కోట్లకు చేరింది. గత ఏడాదితో పోలిస్తే ఇది 11.4 శాతం పెరిగింది. లీగ్ బ్రాండ్ విలువ కూడా రూ.41,106 కోట్లకు చేరి 10.3 శాతం వృద్ధి నమోదు చేసింది.

బ్రాండ్ విలువలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) సుమారు రూ.2,987 కోట్లతో అగ్రస్థానంలో నిలిచింది. రూ.3 వేల కోట్ల మార్కుకు చేరువైన తొలి క్రికెట్ ఫ్రాంచైజీగా చరిత్ర సృష్టించింది. ముంబై ఇండియన్స్ దాదాపు రూ.2,528 కోట్లతో రెండో స్థానంలో నిలవగా, కోల్‌కతా నైట్‌రైడర్స్ సుమారు రూ.2,346 కోట్లతో మూడో స్థానం దక్కించుకుంది. చెన్నై సూపర్ కింగ్స్ రూ.2,336 కోట్లతో నాలుగో స్థానానికి పరిమితమైంది.

మిగిలిన జట్లలో సన్‌రైజర్స్ హైదరాబాద్ సుమారు రూ.1,608 కోట్లతో ఐదో స్థానంలో నిలిచింది. రాజస్థాన్ రాయల్స్ దాదాపు రూ.1,541 కోట్లతో ఆరో స్థానం దక్కించుకుంది. పంజాబ్ కింగ్స్ రూ.1,513 కోట్లతో ఏడు, గుజరాత్ టైటాన్స్ సుమారు రూ.1,503 కోట్లతో ఎనిమిదో స్థానాల్లో నిలిచాయి. ఢిల్లీ క్యాపిటల్స్ దాదాపు రూ.1,494 కోట్లతో తొమ్మిది, లక్నో సూపర్ జెయింట్స్ సుమారు రూ.1,168 కోట్లతో పదో స్థానంలో నిలిచాయి.

2026లో ఫ్రాంచైజీల యాజమాన్యంలోనూ కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. బ్లాక్‌స్టోన్, బోల్ట్ వెంచర్స్, ఆదిత్య బిర్లా గ్రూప్, టైమ్స్ ఆఫ్ ఇండియా గ్రూప్‌తో కూడిన కన్సార్టియం ఆర్సీబీని సుమారు రూ.17,042 కోట్ల విలువకు కొనుగోలు చేసింది. మరోవైపు మిట్టల్ కుటుంబం, అదర్ పూనావాలా కలిసి రాజస్థాన్ రాయల్స్‌ను సుమారు రూ.15,797 కోట్ల విలువతో సొంతం చేసుకున్నారు. ఐపీఎల్‌కు ప్రపంచ పెట్టుబడిదారుల నుంచి లభిస్తున్న ఆదరణకు ఈ ఒప్పందాలు నిదర్శనమని నివేదిక పేర్కొంది.

## వన్డేల్లో గిల్, టీ20ల్లో ఇషాన్ టాప్.. 230 స్థానాలు ఎగబాకిన యంగ్ సెన్సేషన్ వైభవ్!

- వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో తిరిగి అగ్రస్థానానికి చేరిన గిల్
- టీ20 బ్యాటర్ల జాబితాలో నం.01 ర్యాంకును నిలబెట్టుకున్న ఇషాన్
- టీ20ల్లో 230 స్థానాలు ఎగబాకి టాప్ 50లోకి దూసుకొచ్చిన సూర్యవంశీ
- టీ20 బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో 31 స్థానాలు మెరుగుపరుచుకున్న బిష్ణోయ్








**స్పోర్ట్స్ డెస్క్ :**

ఐసీసీ తాజాగా ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో భారత క్రికెటర్లు తమ ఆధిపత్యాన్ని కొనసాగించారు. భారత యువ ఓపెనర్ శుభ్‌మన్ గిల్ వన్డే బ్యాటింగ్ చార్టుల్లో మళ్లీ నంబర్ 1 స్థానాన్ని కైవసం చేసుకోగా, 15 ఏళ్ల కుర్రాడు వైభవ్ సూర్యవంశీ టీ20ల్లో సంచలనం సృష్టించాడు. జింబాబ్వేతో సిరీస్‌లో అద్భుత ప్రదర్శనతో ఏకంగా 230 స్థానాలు ఎగబాకి అందరి దృష్టిని ఆకర్షించాడు.

ఇటీవల హరారేలో జింబాబ్వేతో జరిగిన టీ20 సిరీస్‌ను భారత్ 30తో క్లీన్ స్వీప్ చేసిన సంగతి తెలిసిందే. ఈ సిరీస్‌లో అద్భుతంగా రాణించిన వైభవ్ సూర్యవంశీ, 50.33 సగటుతో 151 పరుగులు చేసి 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డును అందుకున్నాడు. ఈ ప్రదర్శనతో అతను టీ20 బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో 230 స్థానాలు మెరుగుపరుచుకుని, తొలిసారి టాప్ 50లోకి అడుగుపెట్టి 48వ ర్యాంకులో నిలిచాడు.

మరోవైపు టీ20 బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో భారత వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ తన నంబర్ వన్ స్థానాన్ని నిలబెట్టుకున్నాడు. జింబాబ్వే సిరీస్‌లో 81 పరుగుల ఇన్నింగ్స్‌తో రాణించిన కిషన్, ప్రస్తుతం 910 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. ఇదే సిరీస్‌లో అతను తన కెరీర్ బెస్ట్ 916 పాయింట్లను కూడా అందుకున్నాడు. టీ20 బ్యాటింగ్ ఆల్‌టైమ్ రేటింగ్స్‌లో అభిషేక్ శర్మ (931), డేవిడ్ మలన్ (919) తర్వాత ఇది మూడో అత్యధికం.

ఇదే జాబితాలో తిలక్ వర్మ రెండు స్థానాలు మెరుగుపరుచుకుని 6వ ర్యాంకుకు, శ్రేయస్ అయ్యర్ ఏడు స్థానాలు ఎగబాకి 24వ ర్యాంకుకు చేరుకున్నారు. బౌలింగ్‌లో లెగ్ స్పిన్నర్ రవి బిష్ణోయ్ 31 స్థానాలు దూసుకెళ్లి 41వ ర్యాంకును దక్కించుకున్నాడు.

ఇక, వన్డే ఫార్మాట్‌లో న్యూజిలాండ్ ఆటగాడు డారిల్ మిచెల్ అగ్రస్థానం నుంచి కిందకు జారడంతో శుభ్‌మన్ గిల్‌కు మళ్లీ నంబర్ వన్ కిరీటం దక్కింది. మిచెల్ జనవరి నుంచి అగ్రస్థానంలో ఉండగా, ఇటీవల అంతర్జాతీయ మ్యాచ్‌లకు దూరంగా ఉండటం గిల్‌కు కలిసొచ్చింది.

టెస్ట్ క్రికెట్‌లోనూ పలువురు ఆటగాళ్లు తమ ర్యాంకులను మెరుగుపరుచుకున్నారు. పాకిస్థాన్‌పై అద్భుతంగా రాణించిన వెస్టిండీస్ ఆల్‌రౌండర్ జస్టిన్ గ్రీవ్స్, బౌలర్ల జాబితాలో 21 స్థానాలు ఎగబాకి 48వ ర్యాంకును, ఆల్‌రౌండర్ల జాబితాలో 9వ ర్యాంకును అందుకున్నాడు. పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ అజామ్ నాలుగు స్థానాలు మెరుగుపరుచుకుని టెస్ట్ బ్యాటింగ్‌లో 15వ స్థానంలో నిలిచాడు.

## 'ఇకపై పసుపు జెర్సీ ధరించను'.. అంతర్జాతీయ ఫుట్‌బాల్‌కు నేమార్ వీడ్కోలు

- 16 ఏళ్ల బ్రెజిల్ జాతీయ జట్టు ప్రస్థానానికి ముగింపు
- 2026 ప్రపంచకప్‌లో ఓటమే తన చివరి మ్యాచ్ అని వెల్లడి
- డ్రెస్సింగ్ రూమ్ వివాదంపై స్పష్టతనిచ్చిన స్టార్ ప్లేయర్
- ఇకపై తన పూర్తి దృష్టి క్లబ్ కెరీర్‌పైనేనని ప్రకటన



**స్పోర్ట్స్ డెస్క్ :**

బ్రెజిల్ ఫుట్‌బాల్ దిగ్గజం, ఆ జట్టు ఆల్‌టైమ్ టాప్ స్కోరర్ అయిన నేమార్ జూనియర్ తన అంతర్జాతీయ కెరీర్‌కు ముగింపు పలికాడు. 34 ఏళ్ల నేమార్.. 16 ఏళ్లకు పైగా సాగిన తన జాతీయ జట్టు ప్రస్థానానికి వీడ్కోలు పలుకుతున్నట్లు అధికారికంగా ప్రకటించాడు. 2026 ఫిఫా ప్రపంచకప్ తర్వాత తన భవిష్యత్తుపై నెలకొన్న ఊహాగానాలకు తెరదించుతూ ఈ సంచలన నిర్ణయం తీసుకున్నాడు.

కోపా సుడాఅమెరికానా టోర్నమెంట్‌లో భాగంగా తన క్లబ్ శాంటోస్ తరఫున ఆడిన మ్యాచ్ అనంతరం నేమార్ ఈ విషయాన్ని ధ్రువీకరించాడు. వెనిజులాకు చెందిన యూనివర్సిడాడ్ సెంట్రల్‌పై శాంటోస్ 42 తేడాతో విజయం సాధించిన తర్వాత అతడు మీడియాతో మాట్లాడాడు. 2026 ప్రపంచకప్‌లో రౌండ్ ఆఫ్ 16లో నార్వే చేతిలో ఓటమి పాలైన మ్యాచే బ్రెజిల్ తరఫున తనకు చివరిదని స్పష్టం చేశాడు. జాతీయ జట్టుతో తన ప్రయాణం ముగిసిందని, ఎలాంటి పశ్చాత్తాపం లేకుండా వైదొలగుతున్నానని తెలిపాడు.

"జాతీయ జట్టుతో నా ప్రయాణం ముగిసింది. నేను చరిత్ర సృష్టించాను, ఎంతో సంతోషంగా ఉన్నాను. నా రక్తాన్ని, నా జీవితాన్ని ఇచ్చాను. పసుపు జెర్సీ కోసం ఎల్లప్పుడూ పోరాడాను. కానీ, ఇకపై నేను జాతీయ జట్టుకు ఆడాలనుకోవడం లేదు" అని నేమార్ భావోద్వేగంగా వ్యాఖ్యానించాడు. ఈ ప్రకటనతో బ్రెజిల్ ఫుట్‌బాల్‌లో ఒక శకం ముగిసినట్లయింది. నేమార్ పలు ఫిఫా ప్రపంచకప్‌లు, కోపా అమెరికా టోర్నమెంట్లు, ఒలింపిక్స్‌లో దేశానికి ప్రాతినిధ్యం వహించాడు.

ఇదే సమయంలో ఇటీవలి క్లబ్ మ్యాచ్ తర్వాత డ్రెస్సింగ్ రూమ్‌లో యువ సహచర ఆటగాళ్లను విమర్శించి, భయపెట్టారని వచ్చిన వార్తలను నేమార్ ఖండించాడు. "ఇలాంటి వార్తలు బాధను, విసుగును కలిగిస్తాయి. మ్యాచ్ తర్వాత నేను మాట్లాడాను. ఇంకా మెరుగ్గా ఆడాలని డిమాండ్ చేశాను. జట్టు కెప్టెన్‌గా ఆ మాత్రం చెప్పే హక్కు నాకు ఉంది" అని స్పష్టం చేశాడు. అంతర్జాతీయ ఫుట్‌బాల్ నుంచి తప్పుకున్నప్పటికీ, నేమార్ తన క్లబ్ కెరీర్‌ను శాంటోస్‌తో కొనసాగించనున్నాడు. కోపా సుడాఅమెరికానాలో తాజా విజయంతో శాంటోస్ జట్టు రౌండ్ ఆఫ్ 16కు అర్హత సాధించింది. తదుపరి రౌండ్‌లో ఈక్వెడార్‌కు చెందిన మకారా జట్టుతో తలపడనుంది.

# సిత్తరాల నవ్వు.. సిలకల్లే నువ్వు..




తిరువీర్, ఫరియా అబ్దుల్లా జంటగా నటిస్తున్న తాజా చిత్రం 'భగవంతుడు'. జి.జి.విహారి దర్శకుడు. రవి పనస ఫిల్మ్ కార్పొరేషన్ పతాకంపై రవి పనస ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రొమాంటిక్ పీరియడ్ పొలిటికల్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకురానుంది. ఇటీవలే ఈ చిత్రం నుంచి రెండో పాట 'సిత్తరాల నవ్వు' విడుదలైంది.కృష్ణప్రసాద్ స్వరపరచిన ఈ పాటకు జి.జి.విహారి సాహిత్యాన్ని అందించారు. జావెద్ అలీ ఆలపించారు. 'సిత్తరాల నవ్వు..అరే సిలకల్లే నువ్వు, చేమంతి పువ్వు, నీలాల కళ్లు..' అంటూ కథానాయిక అందాన్ని వర్ణిస్తూ ఈ పాట సాగింది. పల్లెటూరి నేపథ్యంలో విజువల్స్ ఆకట్టుకునేలా ఉన్నాయి.



# ప్యారడైజ్‌లో ప్రత్యేకగీతం

సినీరంగంలో కొన్ని కాంబినేషన్స్ ప్రత్యేకంగా నిలుస్తుంటాయి. అలాంటి వాటిలో నాని-కీర్తిసురేష్ కాంబో ఒకటి. ఇప్పటికే ఈ జోడీ నేను లోకల్, దసరా వంటి హిట్ చిత్రాల్లో ప్రేక్షకుల్ని అలరించారు. తాజాగా ఈ జంట మరోసారి వెండితెరపై సందడి చేసేందుకు సిద్ధమవుతున్నారు. నాని తాజా చిత్రం 'ది ప్యారడైజ్'లో కీర్తి సురేష్ ఓ ప్రత్యేకగీతంలో నర్తిస్తున్నట్లు తెలిసింది. హైదరాబాద్‌లో వేసిన ఓ స్పెషల్ సెట్‌లో ఈ పాటతో పాటు కొన్ని సన్నివేశాలను నాని-కీర్తిసురేష్‌లపై తెరకెక్కిస్తున్నారని సమాచారం.'దసరా' చిత్రంలో పల్లెటూరి అమ్మాయి వెన్నెల పాత్రలో కీర్తిసురేష్ అభినయం అందరిని ఆకట్టుకుంది. నానితో ఆమె కెమిస్ట్రీ హైలైట్‌గా నిలిచింది. ఈ నేపథ్యంలో మరోమారు ఈ భామ నానితో కలిసి నటిస్తుండటం విశేషం. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న 'ది ప్యారడైజ్' చిత్రంలో కయాదు లోహర్ కథానాయికగా నటిస్తున్నది. సికింద్రాబాద్ నేపథ్యంలో పీరియాడిక్ డ్రామాగా తెరకెక్కిస్తున్నారు.



# షీ ఈజ్ మై బుజ్జి బ్యూటీ..

మల్టీ టాలెంటెడ్ జీవీ ప్రకాశ్‌కుమార్, కయదు లోహర్ జంటగా నటిస్తున్న డార్క్ ఫాంటసీ సూపర్ నాచురల్ థ్రిల్లర్ 'ఇమ్మోర్టల్'. మరియప్పన్ చిన్న దర్శకుడు. అరుణ్‌కుమార్ ధనశేఖరన్ నిర్మాత. ప్రస్తుతం ఈ సినిమా నిర్మాణ దశలో ఉన్నది. ఇప్పటికే విడుదల చేసిన పాటకు మంచి స్పందన వస్తున్నదని మేకర్స్ ఆనందం వెలిబుచ్చారు. తాజాగా ఈ సినిమా నుంచి రెండో పాటను మంగళవారం విడుదల చేశారు. 'షీ ఈజ్ మై లవ్లీ ప్రెట్టీ.. షీ ఈజ్ మై బుజ్జి బ్యూటీ.. షీ ఈజ్ మై హాటీ స్వీటీ..' అంటూ ఆధునిక ధోరణిలో సాగే ఈ పాటను రాజశ్రీ సుధాకర్ రాయగా, సామ్ పీఎస్ స్వరపరిచారు. అరవింద్ శ్రీనివాస్ ఆలపించారు. ఈ పాటలో జీవీ ప్రకాశ్‌కుమార్, కయదు లోహర్‌ల మధ్య కెమిస్ట్రీ ఆసక్తికరంగా ఉంది. యువతరం సంగీత ప్రియులను ఆకట్టుకునేలా ఈ పాటను చిత్రీకరించారని తెలుస్తున్నది.




# ట్రోల్స్‌కి కిరణ్ అబ్బవరం స్ట్రాంగ్ కౌంటర్

యంగ్ హీరో కిరణ్ అబ్బవరం, శ్రీ గౌరీ ప్రియ జంటగా నటించిన తాజా చిత్రం 'చెన్నై లవ్ స్టోరీ' బాక్సాఫీస్ వద్ద విజయవంతంగా దూసుకుపోతోంది. దర్శకుడు రవి నంబూరి తెరకెక్కించిన ఈ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌ను మాస్ మూవీ మేకర్స్, అమృత ప్రొడక్షన్స్ బ్యానర్లపై నిర్మాతలు ఎస్‌కేఎన్, సాయి రాజేష్ సంయుక్తంగా నిర్మించారు. జూలై 24న విడుదలైన ఈ సినిమా మంచి టాక్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ బాక్సాఫీస్ వద్ద ఆకట్టుకునే వసూళ్లను నమోదు చేస్తోంది. సినిమా విజయాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లో నిర్వహించిన గ్రాండ్ సక్సెస్ మీట్‌కు యువ హీరో అక్కినేని నాగచైతన్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చిత్రబృందాన్ని అభినందించిన ఆయన, సినిమా విజయంపై సంతోషం వ్యక్తం చేశారు. అయితే ఈ కార్యక్రమంలో మీడియా ప్రతినిధులు అడిగిన ఓ ప్రశ్నకు కిరణ్ అబ్బవరం ఇచ్చిన సమాధానం ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.'చెన్నై లవ్ స్టోరీ' విజయం సాధించిన తర్వాత సోషల్ మీడియాలో కొన్ని ట్రోల్స్ వైరల్ అయ్యాయి. పీఆర్ టీమ్ ద్వారా సినిమాకు హిట్ టాక్ తీసుకొచ్చారని, థియేటర్ టికెట్లు కొనిపించి కలెక్షన్లు పెంచారనే ప్రచారం జరుగుతుండటంపై ఓ రిపోర్టర్ ప్రశ్నించగా, కిరణ్ అబ్బవరం నేరుగా స్పందించారు.ఇలాంటి ప్రశ్నలను దాటవేయడం కంటే సమాధానం చెప్పడం మంచిది. పీఆర్ టీమ్‌లతోనే హిట్‌లు వస్తే ఇండస్ట్రీలో ప్రతి సినిమా సూపర్ హిట్ అవుతుంది. ఎంత ప్రచారం చేసినా ప్రేక్షకులు ఆదరించకపోతే సినిమా విజయం సాధించదు. చివరికి తీర్పు చెప్పేది ప్రేక్షకులే. వారి అభిరుచిని ఎప్పుడూ గౌరవించాలి అని అన్నారు. సినిమాకు వస్తున్న స్పందన గురించి మాట్లాడుతూ కిరణ్, చెన్నై లవ్ స్టోరీని చూసేందుకు థియేటర్లకు దాదాపు 60 శాతం ఫ్యామిలీ ఆడియన్స్ వస్తున్నారు. వాళ్లలో చాలామంది సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండరు. సినిమా బాగుందని తెలిసి, మౌత్ టాక్ ఆధారంగానే థియేటర్లకు వస్తున్నారు. ఒక సినిమా విజయాన్ని కేవలం పీఆర్‌తో ముడిపెట్టడం సరైన విధానం కాదు అని తెలిపారు.

# ఆరు నెలలు నాతో మాట్లాడలేదు

'లెనిన్'తో ఎట్టకేలకు హిట్ ట్రాక్ ఎక్కేసింది పూణే పూబోణి భాగ్యశ్రీ బోర్సే. ప్రస్తుతం 'లెనిన్' సక్సెస్‌ని ఎంజాయ్ చేస్తూ, మరోవైపు తమిళంలో శివకార్తికేయన్ సరసన 'సియోన్' చిత్రంలో నటిస్తూ బిజీగా ఉన్నది ఈ అందాలభామ. తాజాగా ఓ కళాశాల విద్యార్థులతో టాక్ షోలో ముచ్చటించిన భాగ్యశ్రీ.. తన సినీ ప్రయాణానికి సంబంధించిన ఆసక్తికరమైన విషయాన్ని పంచుకున్నది. 'నాకు నటనంటే ఇష్టం. నటిని కావడం నా గోల్.కెరీర్ విషయంలో మన నిర్ణయాన్ని మన మనస్సాక్షి అంగీకరించినప్పుడు, ఇక ఏ విషయంలోనూ రాజీ పడాల్సిన అవసరం లేదు. ఒకవేళ రాజీ పడాల్సివస్తే, మనకు మనమే పశ్చాత్తాప పడాల్సి వస్తుంది. అందుకే నా నిర్ణయాన్ని నేరుగా అమ్మకు ఫోన్ చేసి చెప్పాను. 'వద్దు' అనింది. నాన్నకు ఫోన్ చేస్తే 'అమ్మ వద్దన్న పని ఎలా చేస్తావ్?' అని ప్రశ్నించారు. అక్క అయినా మద్దతుగా నిలుస్తుందనుకుంటే.. 'అమ్మ నాన్న వద్దంటున్నారు కదా?' అనేసింది. ఇలా అంతా 'నో' చెప్పేశారు. కానీ నేను మాత్రం వెనక్కి తగ్గలేదు. ఆడిషన్స్‌కి వెళ్లిపోయా. దీంతో ఇంట్లో వాతావరణం వేడెక్కింది. మా అమ్మ ఆరు నెలలు నాతో మాట్లాడ్లేదు. నన్ను వాట్సాప్‌లో కూడా బ్లాక్ చేసింది.



Printed, Published and Owned by **RAVU RAJITHA,** Printed at **KAKATHIYA PRINTERS,** LN Colony, Uppal IDA, Uppal. **Editor: RAVU NAGI REDDY. RAJAMUDRA PUBLICATIONS,** Peerzadiguda, Medchal - Malkajigiri Dist. Telangana - 98, **RNI NO : TELTEL/2024/86684,** Contact No :98484 83466 9182474575, MAIL ID: rajaamudranews@gmail.com